




PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 312, పేజీలు - 08

శుక్రవారం, మే 1, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD








# తెలంగాణపై బీజేపీ సర్జికల్ స్ట్రైక్

## - ఐదు రాష్ట్రాల ఫలితాల వెంటే మోదీ జనాగ్రహ సభ!



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాల్లో ప్రధాన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలని బీజేపీ కృతనిశ్చయంతో ఉంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ సానుకూల ఫలితాలను ఆశిస్తోంది. ఈ ఫలితాలు వెలువడిన వారం రోజుల్లోనే ప్రధాని నరేంద్ర మోదీని రంగంలోకి దించి, తెలంగాణలో రాజకీయ ప్రకంపనలు సృష్టించాలని అధిష్టానం ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ పర్యటనలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు జనాగ్రహ సభను కూడా ఖరారు చేసింది. రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న ప్రజల అసంతృప్తిని తమకు అనుకూలంగా మార్చుకోవాలని పార్టీ భావిస్తోంది.

### బెంగాల్‌లో గెలిస్తే ఆగరు!

ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ ఫలితాలపై బీజేపీ భారీ ఆశలు పెట్టుకుంది. ఒకవేళ బెంగాల్ గడ్డపై కాషాయ జెండా ఎగిరితే, ఆ ఉత్సాహం తెలంగాణ బీజేపీ నేతల్లో రెట్టింపు కానుంది. బెంగాల్ విజయం ఇక్కడి కేడర్‌లో కొత్త రక్తం నింపుతుందని, ఆ ఊపుతోనే మిషన్ తెలంగాణ ను వేగవంతం చేయవచ్చని అమిత్ షా వంటి అగ్రనేతలు భావిస్తున్నారు. బెంగాల్ వంటి బలమైన ప్రాంతీయ శక్తి ఉన్న రాష్ట్రంలోనే గెలవగలిగితే, తెలంగాణలో కేసీఆర్ మార్కు రాజకీయాలను ఎదుర్కోవడం కష్టం కాదనే సంకేతాలను మోదీ సభ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు.

### జనాగ్రహసభకు భారీగా జన సమీకరణ

ప్రధాని మోదీ నిర్వహించబోయే జనాగ్రహ సభ కేవలం ఒక సాధారణ బహిరంగ సభ మాత్రమే కాదు. కాంగ్రెస్ ప్రస్తుతం ఎదుర్కొంటున్న అంతర్గత సంక్షోభం, బీఆర్ఎస్‌లో వినిపిస్తున్న అసమ్మతి స్వరాలను తమ వైపు తిప్పుకోవడానికి ఇదొక వేదిక కానుంది. తెలంగాణలో బీఆర్ఎస్‌కు అసలైన ప్రత్యామ్నాయం బీజేపీనే అనే బలమైన ముద్రను వేయడానికి మోదీ ఈ వేదికపై నుంచి కీలక ప్రకటనలు చేసే అవకాశం ఉంది. ఈ సభ ద్వారా అటు అధికార పక్షాన్ని, ఇటు కాంగ్రెస్‌ను ఏకకాలంలో ఇరకాటంలోకి నెట్టాలన్నది కాషాయ వ్యూహం. తెలంగాణ బీజేపీ నేతలు సైతం ఈ పర్యటనపై భారీ ఆశలు పెట్టుకున్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే మోదీ రాకతో రాష్ట్రవ్యాప్తంగా భారీ చేరికలకు ప్లాన్ చేస్తున్నారు. ఇతర పార్టీల్లోని అసంతృప్త నేతలకు బీజేపీలో చేరడానికి మోదీ సభ ఒక ముహూర్తం గా మారుతుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

### గేరు మార్చుతున్న బీజేపీ

బెంగాల్ ఫలితాలు అనుకూలంగా వస్తే, తెలంగాణలో బీజేపీ నేతల దూకుడుకు అడ్డుకట్ట వేయడం ఎవరికీ సాధ్యం కాదన్న భావన రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. బీజేపీ తన రెండో గేరును మార్చి వేగంగా ముందుకు దూసుకెళ్లడానికి సిద్ధమైంది. ఐదు రాష్ట్రాల ఫలితాలు ఇచ్చే బూస్ట్‌తో మోదీ జనాగ్రహం ద్వారా తెలంగాణలో రాజకీయ సమీకరణాలను మార్చేయాలని చూస్తోంది. ఈ పర్యటన తర్వాత రాష్ట్ర రాజకీయాలు కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ అన్నట్లుగా మారుతాయా లేదా అన్నది మే మొదటి వారంలో తేలనుంది.

# 'అబార్షన్' చట్టంపై కీలక సూచనలు

- గర్భం దాల్చిన అత్యాచారానికి గురైన 15 ఏళ్ల బాలిక
- 30 వారాల గర్భవిచ్ఛిత్తికి అనుమతించిన సుప్రీంకోర్టు
- మైనర్ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని ఎయిమ్స్ ఆందోళన



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) అత్యాచారానికి గురైన మైనర్ బాలిక అబార్షన్ కేసులో సుప్రీం కోర్టు గురువారం సంచలన ఆదేశాలు జారీచేసింది. 15 ఏళ్ల బాలిక 30 వారాల గర్భవిచ్ఛిత్తికి ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం అనుమతిచ్చింది.

2లో..

# విద్యార్థులకు నాణ్యమైన వస్తువులు అందించాలి

## - జూన్ 15 నాటికి స్కూల్స్‌కి యూనిఫాం చేరాలి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) విద్యార్థులకు అవసరమైన సామగ్రి అంతా సకాలంలో అందేలా చూడాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. దుస్తులు, నోటు పుస్తకాలు, ఇతర సామగ్రి సకాలంలో అందితే విద్యార్థులు చదువుపై పూర్తి స్థాయిలో శ్రద్ధ చూపుతారని సీఎం అన్నారు. విద్యా శాఖతో పాటు బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖలు, ఎస్సీ డెవలప్‌మెంట్ శాఖల పరిధిలోని విద్యా సంస్థల్లోని విద్యార్థులకు అందజేసే సామగ్రి సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్‌పై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గురువారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. గతంలో ఏ శాఖకు ఆ శాఖ ప్రొక్యూర్‌మెంట్, సరఫరా చేపట్టడంతో ఏకరూపత లోపించడంతో పాటు అనేక అక్రమాలు చోటుచేసుకునేవని, వాటిని అరికట్టేందుకు సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని తీసుకువచ్చామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో దుస్తులు, నోటు పుస్తకాలు, ట్రంక్ పెట్టెలు, ఇతర సామగ్రి సరఫరాకు సంబంధించి ఏ శాఖకు ఆ శాఖ చేపట్టడంతో అవకతవకలకు ఆస్కారం ఉండేదన్నారు. అటువంటి అవకతవకలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని సీఎం స్పష్టం చేశారు. సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానంతో జవాబుదారీతనం పెరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

### - జూన్ 15 నాటికి స్కూల్స్‌కి యూనిఫాం చేరాలి

ప్రభుత్వం విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేందుకు

2లో..

# మావిగన్ మాయం

## - ఒక్కసారిగా అంతా గప్‌చుప్!




అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీ రాజకీయాల్లో నెల క్రితం తీవ్ర సంచలన సృష్టించిన "మావిగన్ " అనే పదం ఒక్కసారిగా మాయమైంది. నేతల నోట రావడం మానేసింది. ఆ పదాన్ని ట్రోల్ చేస్తూ హడావిడి చేసిన కూటమి గాని, మావిగన్ పదాన్ని సపోర్ట్ చేస్తూ వరుస ప్రెస్ మీట్‌లు పెట్టిన వైసీపీ గానీ మాట్లాడుకండా సైలెంట్ అయిపోయారు. ఏపీలో ఉన్న రాజకీయ పార్టీల్లో మావిగన్‌పై ఇంతటి మార్పు ఎందుకు వచ్చిందని పరిశీలిస్తే చాలా ఇంట్రెస్టింగ్ విషయాలు బయటకు వస్తున్నాయ్. ప్రపోజల్ పెట్టిన జగన్ మోహన్ రెడ్డి గానీ దానికి కౌంటర్ ఇస్తూ సెటైర్‌లు వేసిన కూటమి గానీ మావిగాన్‌పై పాటిస్తున్న మౌనంపై కారణాలు ఏంటో చూద్దాం.

### - మావిగన్ పై అనవసర పబ్లిసిటీ వద్దు అనుకుంటున్న కూటమి

జగన్ నోటి వెంట మావిగన్ అనే పేరు వినగానే దాన్నో ట్రోల్ మెటీరియల్‌గా మార్చే ప్రయత్నం చేసింది కూటమి.

2లో..

# అమరావతి అభివృద్ధికి రూ.2,540 కోట్లు

## - 41 అంశాలకు ఏపీ కేబినెట్ ఆమోదముద్ర

- ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ముగిసిన ఏపీ క్యాబినెట్ సమావేశం
- వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 41 కీలక అంశాలకు గ్రీన్ సిగ్నల్
- అమరావతి నిర్మాణ పనులు, కరకట్టకు నిధులు, పోలవరం నిర్వాసితులకు లబ్ధి
- 23 ఏళ్లుగా ఎదురుచూస్తున్న కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతులు



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సమావేశమైన మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ కేబినెట్ భేటీలో అభివృద్ధి, మౌలిక వసతులు, పరిపాలనకు సంబంధించి మొత్తం 41 అంశాలపై చర్చించి వాటిపై వచ్చిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. ఈ క్రమంలోనే ఏపీ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. కృష్ణానది ఫ్లడ్ ప్రొటెక్షన్ పనులకు రూ.443 కోట్ల ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అదే సమయంలో అమరావతి సచివాలయంలో గ్లాస్ క్లాడింగ్ సహా పలు పనులకు ఏకంగా రూ.2540 కోట్ల ప్రణాళికకు ఏపీ కేబినెట్ ఆమోదించింది. ఇక అమరావతి క్వాంటమ్ వ్యాలీలో ట్విన్ టవర్స్ నిర్మించేందుకు కూడా ఏపీ కేబినెట్ అనుమతులు మంజూరు చేసింది. అసెంబ్లీ పరిసరాల్లో సివిల్ వర్క్స్‌కు రూ.798 కోట్ల ప్రతిపాదనలకు ఆమోదం కల్పించింది. ఉండవల్లి జోన్‌లో మౌలిక వసతులు అభివృద్ధి చేసేందుకు చేసిన రూ.580 కోట్ల ప్రణాళికలకు కూడా ఆమోదం కల్పించింది. అదే సమయంలో ల్యాండ్ పూలింగ్ నిబంధనల్లో కూడా

2లో..

# పేదరికమే ఇందిరమ్మ ఇండ్లకు అసలైన అర్హత

## - మే చివరి నాటికి డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు కేటాయింపు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్ర వ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు ఏస్థాయిలో కూడా ఉన్నా కూడా మే నెల చివరి నాటికి లబ్ధిదారులను గుర్తించి కేటాయించాలని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులు చివరి దశలో ఉన్న ఇండ్లను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. గురువారం నాడు హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి మెదక్, కరీంనగర్ జిల్లాలకు చెందిన ఇన్‌చార్జి మంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లతో హౌసింగ్ రెవెన్యూ, ఫారెస్టు అధికారాలతో రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తి చేయడానికి ఇంతవరకు ఖర్చు చేసిన మొత్తాన్ని మినహాయించి , తదుపరి అవసరమైన వ్యయాన్ని ఐదు లక్షల లోపు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అందచేస్తామని వెల్లడించారు. అసంపూర్తిగా ఉన్న 2 బిహెచ్ కె లను పూర్తి చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాని పక్షంలో లబ్ధిదారులే నిర్మించుకునేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ ఇండ్ల నిర్మాణాలకు గ్రీన్ ఛానల్‌లో నిధులు విడుదల చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

2లో..

# "రక్షణ సేన"గా మారిన రాష్ట్ర సేన

- కవిత కొత్త పార్టీకి ఈసీ గ్రీన్ సిగ్నల్
- కానీ పార్టీ పేరులో మార్పు!
- అధికారిక ఉత్తర్వులు వెలువరించిన ఈసీ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాలో ఇటీవలె ఒక కొత్త పార్టీ అవతరించిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటికి వచ్చిన కవిత తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పేరుతో గత నెల 25వ తేదీన గ్రాండ్‌గా

2లో..

# డిన్నర్ విత్ ది రియల్ విన్నర్స్

- 'బిజినెస్ రిఫార్మర్' అవార్డు ఘనత మీదే
- ప్రభుత్వ యంత్రాంగానికి చంద్రబాబు ఆత్మీయ విందు
- మీరే అసలైన విజేతలు అంటూ ప్రభుత్వ యంత్రాంగానికి ప్రశంసలు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించిన సందర్భంగా అసలైన విన్నర్స్ మీరేనంటూ కీలక అధికారులకు విందు ఇచ్చారు. డిన్నర్ విత్ ది రియల్ విన్నర్స్ పేరుతో జరిగిన ఈ వేడుకలో మంత్రులు, ఉన్నతాధికారులతో పాటు క్షేత్రస్థాయిలో కష్టపడిన మండల స్థాయి ఉద్యోగులను సైతం ముఖ్యమంత్రి ఆహ్వానించారు.

### రియల్ విన్నర్స్ కోసం సీఎం ఆత్మీయ విందు

2లో..



# వీహెచ్, శివధర్ రెడ్డిలకు కీలక పదవులు

## - జీవో జారీ చేసిన సీఎస్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి రేవంత్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత వీ హనుమంత రావు కు కొత్త పదవి కట్టబెట్టారు. కాంగ్రెస్ లో సుదీర్ఘ కాలంగా పని చేస్తున్న వీహెచ్ రేవంత్ బాధ్యతల స్వీకరణ నాటి నుంచి మద్దతుగా నిలిచారు. ఇదే సమయంలో ఈ రోజు డీజీపీగా పదవీ విరమణ చేసిన శివధర్ రెడ్డికి కొత్త బాధ్యతలు కేటాయించారు. కొత్త డీజీపీగా సీవీ ఆనంద్ నియమితులు అయ్యారు. ఈ ఇద్దరి పదవుల ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. సీనియర్ నాయకుడు వీ. హనుమంత రావుకు కూడా ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించారు.

2లో..

# పోలీస్ శక్తి అంటే గౌరవంగా జీవించడమే

## - వీడ్కోలు సభలో డీజీపీ శివధర్ రెడ్డి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి పదవీ విరమణ చేశారు. డీజీపీగా పదవీకాలం ముగియడంతో పోలీస్ అకాడమీలో డీజీపీ శివధర్ రెడ్డికి గౌరవ వీడ్కోలు పలికారు. పోలీస్ అకాడమీలోని పరేడ్ గ్రౌండ్‌లో శివధర్‌రెడ్డికి గౌరవ వందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్, నూతన డీజీపీ సీవీ ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 32 ఏళ్ల పోలీస్ జీవితంలో అనేక అనుభవాలు,

2లో..

# 'అబార్షన్' చట్టంపై కీలక సూచనలు

కానీ, దీనిపై క్యూరేటివ్ పిటిషన్ దాఖలు చేసిన ఎయిమ్స్ ఈ దశలో అబార్షన్ వల్ల ఆ బాలిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో కేంద్రానికి కీలక సూచనలు చేసిన సుప్రీం కోర్టు అత్యాచార బాధితుల కోసం చట్టాలను సవరించాలని పేర్కొంది. మహిళకు ఇష్టం లేకుండా గర్భాన్ని కొనసాగించమని మరీ ముఖ్యంగా బాలికను బలవంతం చేయలేమని సుప్రీంకోర్టు ఇటీవల ఈ కేసులో వ్యాఖ్యానించింది.అనంతరం బాలిక అబార్షన్‌కు అనుమతిచ్చింది. ఈ క్రమంలోనే క్యూరేటివ్ పిటిషన్ వేసిన ఎయిమ్స్ బాలికకు ఈ దశలో అబార్షన్ చేస్తే ఆమె ప్రాణాలకు ప్రమాదమని పేర్కొంది. "ఈ క్యూరేటివ్ పిటిషన్‌ను ఆవేదనతో తీసుకొస్తున్నాం. ఈ దశలో అబార్షన్ సాధ్యం కాదు. అలా చేయడం వల్ల ఆమె ఆరోగ్యంపై దీర్ఘకాలికంగా తీవ్ర ప్రభావం పడుతుంది, ఇక్కడొక అవకాశం ఉంది ప్రసవానికి ఇంకా నాలుగు వారాలే సమయం ఉంది కాబట్టి బిడ్డను కని, ఎవరికైనా దత్తత ఇచ్చే అంశాన్ని పరిశీలించొచ్చు, ఇదంతా బాధితురాలి క్షేమం కోసమే" అని ఎయిమ్స్ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి కోర్టుకు నివేదించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పందిస్తూ "మైనర్ బాలికపై అత్యాచారానికి సంబంధించిన కేసు ఇది ఈ ఘటన క్షోభ ఆమెను జీవితాంతం వెంటాడుతుంది. ఆమె ఎంత వేదనను అనుభవించిందో ఊహించుకోండి ఆమె ఆరోగ్యంపై శాశ్వత ప్రభావం చూపకపోతే అబార్షన్ చేయాలి బాలికకు ఎదురయ్యే ఆరోగ్య ఇబ్బందుల గురించి ఆమె తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇవ్వాలి వారు సరైన నిర్ణయం తీసుకోవడానికి సహకరించాలి, అందుకే ఈ విషయంలో నిర్ణయాన్ని బాధితురాలు, ఆమె తల్లిదండ్రులకే వదిలేస్తున్నాం" అని అభిప్రాయపడింది. అత్యాచార బాధితులు గర్భం దాల్చితే దానిని ఏ సమయంలోనైనా తొలగించుకునేలా చట్టంలో మార్పులు చేయాలని కేంద్రానికి ఈ సందర్భంగా సూచనలు చేసింది. 20 వారాలు దాటిన తర్వాత కూడా అబార్షన్ చేసుకునేలా అత్యాచార బాధితులకు అనుమతించేలా చట్టాన్ని సవరించాలని స్పష్టం చేసింది. గర్భం తన చదువుతో సహా జీవితాన్ని ఇప్పటికే తీవ్రంగా ప్రభావితం చేసిందని, దానివల్ల నెలల తరబడి స్కూల్‌కు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని బాధితురాలు వాపోయింది. 'ప్రతి రోజు తనకు చాలా బాధాకరంగా ఉంది' అని ఆవేదన వ్యక్తం చేసింది.

# విద్యార్థులకు నాణ్యమైన వస్తువులు అందించాలి

ప్రయత్నం చేస్తుందని, సరఫరాదారుల ప్రయోజనాలు కాపాడేందుకు కాదు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థులకు అందజేసే నోటు పుస్తకాలు, ట్రంక్ పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు, ట్రాక్ షూట్లు, బెడ్ షీట్లు, స్కూల్ బ్యాగ్లు, ఐడీ కార్డులు, యూనిఫాంలు అన్నీ నాణ్యమైనవే ఉండాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యతతో పాటు సకాలంలో అందడంపైనా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జూన్ 15 నాటికి విద్యార్థులకు అవసరమైన సామగ్రి అంతా అందాలని, అలా అందగానే సరఫరాదారులకు చెల్లింపులు పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

**- మండల స్థాయిలో నోడల్ అధికారి నియమించాలి**

విద్యార్థులకు అందజేసే వస్తువులకు సంబంధించి మండల స్థాయిలో ఒక నోడల్ అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. అక్కడి నుంచి క్షేత్ర స్థాయిలో గ్రామాల్లోని పాఠశాలలు, హాస్టళ్లకు వస్తువులు సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని, సరఫరాకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు తీయించాలని అన్నారు. ప్రతి విద్యార్థికి వారికి అవసరమైన సామగ్రి అంతా అందిందా లేదా అనే దానిని చెక్ చేసుకోవాలని సీఎం ఆదేశించారు. నోటు పుస్తకాలు, యూనిఫాం, ఇతర సామగ్రి క్వాలిటీ... వాటిని అందుకున్న తర్వాత వారి భావాలను తెలియజేసేందుకు విద్యార్థుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

**- నాణ్యత విషయంలో రాజీపడొద్దు**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, విద్యాశాఖలలో అందరినీ సమన్వయం చేసుకునేందుకు ఒక సమన్వయ కమిటీని నియమించుకోవాలన్నారు. విద్యార్థులకు అందించే వస్తువుల నాణ్యత విషయంలో రాజీ పడొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి షఫీఉల్లా, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాల మాయాదేవి, సెర్ప్ సీఈవో దివ్య, ఉన్నత విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి సంతోష్, టీజీ బీసీడబ్ల్యూఆర్ఐఈఎస్ కార్యదర్శి బి.సైదులు తదితరులు పాల్గొన్నారు

# మావిగన్ మాయం

ఆ పేరు కాస్త విచిత్రంగా ఉండడమే దానికి ప్రధాన కారణం. అయితే తాము చేసే ప్రచారం వల్ల మావిగన్‌కు తెలియకుండానే జనంలో పాపులారిటీ వచ్చే అవకాశం ఉండడంతో నెమ్మదిగా మాట్లాడటం తగ్గించేసింది కూటమి. జగన్ పై ఏ మాత్రం అవకాశం వచ్చినా విమర్శలు గుప్పించడానికి సిద్ధపడే చంద్రబాబు, లోకేష్ సడన్‌గా మావిగన్‌పై మాట్లాడటం తగ్గించేశారు. మావిగన్ పేరు వినడానికి విచిత్రంగా ఉన్నా దాని వెనుక జగన్ చెప్పిన లాజిక్‌ను జనాలకు చేరకుండా స్కెచ్ వేసింది. అమరావతిపై కోట్లు ఖర్చు పెట్టే బదులు ఆల్రెడీ డెవలప్ అవుతోన్న విజయవాడ, గుంటూరుకు మచిలీపట్నం కలిస్తే ఆటోమేటిక్ గా అభివృద్ధి చెందే రాజధాని వచ్చేస్తుందనే ఆలోచన వస్తే ప్రమాదమని టీడీపీ అధినాయకత్వం గ్రహించింది. ఎప్పుడైతే కూటమిని నడిపిస్తున్న టీడీపీ సైలెంట్ అయిందో కూటమిలోని జనసేన, బీజేపీ కూడా మావిగన్ ఊసెత్తడం లేదు.

**- మావిగన్‌పై మాట్లాడటానికి టైం ఉందని భావిస్తున్న వైసీపీ హై కమాండ్**

'మావిగన్' ప్రస్థానం మొదటిగా తీసుకువచ్చి సంచలనం సృష్టించిన మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు ఆ పేరు ఎత్తడం లేదు. కనీసం ముందస్తు సూచన ఏదీ లేకుండా మావిగన్ అంశం తేవడంతో కన్ఫ్యూజ్ అయిన వైసీపీ కార్యకర్తలు కూడా ప్రస్తుతానికి పూర్తి క్లారిటీ లేక డిఫెన్స్ లో పడ్డారు. ఇక పార్టీ నేతలు, మాజీ మంత్రులదీ అదే దారి. మావిగన్ పేరు ఎత్తగానే "2019–24 మధ్యలో ఏం చేశారు?" అనే కౌంటర్ అధికార పక్షం నుంచి వస్తోంది. దానికి వారివద్ద సరైన సమాధానం లేదు. మరో వైపు జగన్ మెహన్ రెడ్డి కూడా మావిగన్‌ను నెమ్మదిగా ప్రజల్లోకి తీసుకుని వెళ్దాం అనే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. త్వరలోనే ఆయన మరో యాత్ర చేపట్టబోతున్నారు. ఆ సమయంలో రాజధాని పై ప్రజల స్పందన బట్టి మావిగన్‌పై ముందుకు వెళ్దామా వద్దా అనే నిర్ణయం తీసుకునే ఆలోచనలో జగన్ ఉన్నారు. అందుకే ప్రస్తుతానికి మావిగన్ పై వైసీపీ కూడా మొదట్లో ఉన్నంత దూకుడు చూపడం లేదు అనేది విశ్లేషకుల మాట. దానితో ఇటు విపక్షం, అటు అధికార పక్షం రెండూ మావిగన్ పై సైలెంట్ అయిపోయాయి.

# అమరావతి అభివృద్ధికి రూ.2,540 కోట్లు

కొన్ని సవరణలకు ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ఇక పోలవరం ప్రాజెక్టు బాధితుల గృహ యూనిట్ ఖర్చు పెంపునకు కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డ్రెయిన్ సైఫన్ నిర్మాణ పనులకు రూ.76 కోట్లకు పైగా ఖర్చు చేసేందుకు అనుమతి ఇచ్చింది. దేశ రాజధాని ఢిల్లీలో ఏపీ భవన్ నిర్మాణం చేసేందుకు రూ. 124.5 కోట్లు కేటాయిస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. హైకోర్టు, జిల్లా కోర్టుల్లో 21 పోస్టులకు ఆమోదం తెలిపింది. హోంశాఖలో 2000 బ్యాచ్‌కు చెందిన 385 మంది కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా ప్రమోషన్లు ఇచ్చే నిర్ణయానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.?

ప్రకాశం జిల్లా ఇండస్ట్రీయల్ హబ్‌కు భూ కేటాయింపునకు ఆమోదం కల్పించింది. కడపలో డంపింగ్ యార్డ్ కోసం 92 ఎకరాల భూమి కేటాయించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తిరుపతిలో స్పోర్ట్స్ స్కూల్ కోసం భూములు కేటాయించేందుకు ఆమోదముద్ర వేసింది. హంద్రీనీవా ప్రాజెక్ట్‌కు రూ.3099 కోట్ల సవరణ అంచనాకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.

రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖలో 20 కొత్త పోస్టులను సృష్టించడంతో పాటు 9 అవుట్‌సోర్సింగ్ పోస్టులను భర్తీ చేయనున్నారు. మార్క్‌ఫెడ్‌కు రూ.1800 కోట్ల వర్కింగ్ క్యాపిటల్ రుణానికి హామీ ఇచ్చింది. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లకు స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇవ్వడంతోపాటు మున్సిపల్ ఆస్తుల లీజు, రెంట్ ఫిక్సేషన్ రూల్స్‌లో మార్పులు చేయడం మున్సిపల్ చట్టాల్లో సవరణల బిల్లును ప్రతిపాదించడం వంటి అంశాలపై కూడా చర్చించి కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రకాశం జిల్లాలో ఇండస్ట్రీయల్ హబ్ చిత్తూరు జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కు భూములు బదిలీ చేయడం వంటి ప్రతిపాదనలకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

# డిన్నర్ విత్ ది రియల్ విన్నర్స్

బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్–2025 అవార్డు లభించడంలో కీలక పాత్ర పోషించిన అధికారులే అసలైన విజేతలు అని ముఖ్యమంత్రి ప్రశంసించారు. సచివాలయంలో జరిగిన ఈ ఆత్మీయ సమావేశానికి మంత్రులు, సీఎస్, డీజీపీలతో పాటు వివిధ శాఖల అధిపతులు హాజరయ్యారు. సమావేశం ప్రారంభం కాగానే అధికారులు, మంత్రులు చప్పట్లతో సీఎంకు ఘనస్వాగతం పలికారు. మంత్రి పయ్యావుల కేశవ్ సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ భేటీలో, రాష్ట్ర ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న యంత్రాంగాన్ని సీఎం ప్రత్యేకంగా అభినందించారు.

**- సంస్కరణలు ఆయన డీఎన్ఏలోనే ఉన్నాయి!**

రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొన్న సవాళ్లను ప్రస్తావిస్తూ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సంస్కరణలు అనేవి చంద్రబాబు గారి డీఎన్ఏలోనే ఉన్నాయి అని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే ఐటీ, టెలికాం, విద్యుత్ , డ్రిప్ ఇరిగేషన్ వంటి రంగాల్లో ఆయన తెచ్చిన విప్లవాత్మక మార్పులే నేటికీ రాష్ట్రానికి దిక్సూచిగా ఉన్నాయని గుర్తుచేశారు. గత ఐదేళ్ల సంక్షోభం నుండి రాష్ట్రాన్ని గట్టెక్కించడంలో సీఎం విజన్ మరువలేనిదని కొనియాడారు.

**- ఇగోలు లేని పరిపాలన.. టీమ్ ఏపీ స్ఫూర్తి**

ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ ప్రసంగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పరిపాలనలో కానీ, రాజకీయాల్లో కానీ ఇగోలకు పోకుండా అందరినీ కలుపుకుపోయే వ్యక్తి చంద్రబాబు అని లోకేష్ వ్యాఖ్యానించారు. ముఖ్యంగా పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువచ్చే విషయంలో పారిశ్రామికవేత్తలను ప్రసన్నం చేసుకోవడానికి తాము ఒక టీమ్‌లా, ఎలాంటి అహాలు లేకుండా పని చేస్తున్నామని చెప్పారు. ఒక నిర్ణయం తీసుకున్న తర్వాత అది పూర్తయ్యే వరకు అధికారులను సమన్వయం చేసే సీఎం పద్ధతి తమకు ఆదర్శమని పేర్కొన్నారు.

**- 1995 కాదు.. ఇకపై 2024-29 గురించి చెప్పుకోవాలి!**

గతంలో 1995–99 మధ్య జరిగిన అభివృద్ధి గురించి మనం చర్చించుకునే వాళ్లమని, అయితే ఇకపై 2024–29 పాలన గురించి ప్రపంచం చెప్పుకునేలా పని చేస్తామని లోకేష్ ధీమా వ్యక్తం చేశారు. ఒక లక్ష్యాన్ని చేరుకోగానే సీఎం మాకు అంతకంటే పెద్ద లక్ష్యాన్ని ఇస్తారు అని ఆయన నవ్వుతూ వ్యాఖ్యానించడం అధికారుల్లో నవ్వులు పూయించింది. రాష్ట్ర పునర్నిర్మాణంలో మంత్రులు, అధికారులు ఒకే టీమ్‌గా పనిచేసి సరికొత్త రికార్డులను సృష్టిస్తామని ఆయన స్పష్టం చేశారు.

**- స్వర్ణాంధ్ర దిశగా భవిష్యత్తు ప్రణాళిక**

డిన్నర్ కంటే ముందు జరిగిన సమావేశంలో రానున్న రోజుల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించారు. పారిశ్రామిక రంగంలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలవడమే కాకుండా, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకోవాలని సీఎం ఆదేశించారు. మౌలిక వసతుల కల్పన, ఉపాధి అవకాశాల సృష్టిలో ఎక్కడా రాజీ పడకూడదని, సంస్కరణల ఫలాలు క్షేత్రస్థాయిలో సామాన్యుడికి చేరాలని దిశానిర్దేశం చేశారు.

# పేదరికమే ఇందిరమ్మ ఇండ్లకు అసలైన అర్హత

**- డబుల్ బెడ్‌రూం ఇండ్ల కోసం రూ.400 కోట్లు**

అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లను పూర్తి చేయాలని , విద్యుత్, మంచినీటి, డ్రైనేజి , రోడ్లు వంటి కనీస వసతులు కల్పించాలని చాలా ఇండ్లలో అనర్హులు ఉన్నారని, వారిని తొలగించి అర్హులకు ఇవ్వాలని సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలు మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకుని వచ్చారు. దీనిపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ఆదేశాలు ఇచ్చారు. తక్షణమే అనర్హులను తొలగించే చర్యలు చేపట్టాలని, అర్హులకు కేటాయించాలని కలెక్టర్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. ఇందులో ఎమ్మెల్యేలను భాగస్వామ్యులను చేయాలని సూచించారు. రూ.400 కోట్లతో 2 బిహెచ్ కె కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు తీసుకుని అక్కడ నివసించని వారి ఇండ్లను రద్దు చేసి, అర్హులైన ఇతరులకు వాటిని మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

**- అక్రమాలకు పాల్పడితే విధుల నుంచి తొలగింపు**

డబుల్ బెడ్‌రూం ఇండ్ల బిల్లుల చెల్లింపుల్లో అక్రమాలకు పాల్పడితే సస్పెండ్‌తో సరిపెట్టనని సర్వీసు నుంచి తొలగించడానికి కూడా వెనకాడబోమని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పేదవారి సొంత ఇంటి కలను నిజం చేసేలా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లదే అని, ఎల్–1, ఎల్–2, ఎల్–3 దరఖాస్తు ఇప్పుడు చేశారు. అప్పుడు చేశారనేది ముఖ్యం కాదనీ పేదరికమే అర్హతని, అర్హులైన వారికి ఇండ్లను ఇవ్వడమే కలెక్టర్ల బాధ్యత అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మొదటి విడతలో వివిధ కారణాలతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోని వారి స్థానంలో కొత్త వారికి అవకాశం కల్పించాలని అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.


**- ఇంటి నిర్మాణానికి 40 టన్నుల ఇసుక ఫ్రీ**

పేదవాడికి సహాయం అందించాలన్న సదుద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి నిర్మాణానికి అవసరమైన 40 టన్నుల ఇసుకను ఉచితంగా అందచేస్తున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అయితే లబ్దిదారుల ముసుగులో అక్కడక్కడా దుర్వినియోగం అవుతున్నదన్న సమాచారం ఉన్నదని, ఈ నేపథ్యంలో అర్హులకు ఇసుక అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. అక్రమాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, ఆచరించాల్సిన వ్యూహం తదితర అంశాలపై ఒక పాలసీని రూపొందించాలని సూచించారు నగరానికి దూరంగా 2బిహెచ్ కె కాలనీలను నిర్మించడం వల్ల లబ్ధిదారులు అక్కడ నివసించడానికి ఇష్టపడటం లేదని, అక్కడ నివసిస్తే తమ జీవనోపాథికి ఇబ్బందికి కలుగుతుందని లబ్దిదారులు వెళ్లడం లేదు. తీసుకున్న ఇండ్లను అద్దెకి ఇచ్చి నగరంలోనే ఉంటున్నారు. ఇలాంటి వారిని గుర్తించి, వారి స్థానంలో, ఆయా కాలనీలకు సమీపంలో నివసించే వారికి కేటాయించలన్న ఆలోచన చేస్తున్నాము. దీనిపై ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టాం'అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

# "రక్షణ సేన"గా మారిన రాష్ట్ర సేన

పార్టీ పేరును ప్రకటించారు. ఈ క్రమంలోనే కేంద్ర ఎన్నికల సంఘం వద్ద తమ పార్టీ పేరును రిజిస్ట్రేషన్ కోసం పంపించారు. అయితే కేంద్ర ఎన్నికల సంఘం మాత్రం తెలంగాణ రాష్ట్ర సేన కాకుండా తెలంగాణ రక్షణ సేన పేరును అధికారికంగా కల్వకుంట్ల కవిత పార్టీకి కేటాయిస్తూ తాజాగా ఆమోదం తెలిపింది. ఈ మేరకు తెలంగాణ రక్షక సేన పార్టీని గుర్తిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.టీఆర్ఎస్ పార్టీకి అనుమతి ఇస్తూ హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కల్వకుంట్ల కవిత నివాసంలో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు లేఖను అందించారు. ఈ నెల 25వ తేదీన మేడ్చల్‌లోని అద్వయ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో తన కొత్త పార్టీ పేరును తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్)గా కవిత ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే టీఆర్ఎస్ పేరు ప్రస్తుతం అధికారికంగా కవిత పార్టీకి దక్కడంతో బీఆర్ఎస్ పార్టీకి కొత్త తలనొప్పిగా మారిందని విశ్లేషకులు భావిస్తున్నారు.మరోవైపు పార్టీ పేరును ప్రకటించిన కవిత, ఇక తన పార్టీని విస్తరించే పనిలో పడ్డారు. ఈ నేపథ్యంలోనే నిజామాబాద్ జిల్లా లింగంపేట మండలం శెట్పల్లి సంగారెడ్డి గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 మంది యువకులు కవిత పార్టీలో చేరారు. టీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో వారంతా పార్టీ కండువా కప్పుకున్నారు.

# పదో తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులతో సత్తా చాటిన వనపర్తి విద్యాసంస్థలు



**వనపర్తి** విద్యార్థులను అభినందించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పదో తరగతి ఫలితాలలో వనపర్తి పట్టణంలోని పలు విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి మరోసారి తమ ప్రతిభను చాటారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. అనుస్ అకాడమీలో చదువుతున్న టిఆర్ఎస్వి నాయకులు భాగ్యరాజ్ కుమార్తె అక్షర 547/600 మార్కులు సాధించి మంచి ప్రతిభ కనబరిచింది. వనపర్తి టౌన్ ఫస్ట్‌గా, జిల్లా సెకండ్‌గా డా. సీ.వి. రామన్ టాలెంట్ స్కూల్ విద్యార్థిని ఎ. సంజన 582/600 మార్కులతో అద్భుత ఫలితం సాధించింది. సీ.వి. రామన్ టాలెంట్ స్కూల్ చెందిన మరో విద్యార్థిని మదిహ 564/600 మార్కులు సాధించి ప్రతిభను చాటింది. ఈ సందర్భంగామాజీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహమే ఈ విజయాలకు కారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, ప్రేమ్ నాథ్ రెడ్డి, నాగన్న యాదవ్, నరసింహ,కౌన్సిలర్ శ్రీకర్ గౌడ్, సుబ్బు నందిమల్ల, సయ్యద్ జమీల్, అలీమ్, వంశీ, కుమార్, సంతోష్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు

# వీహెచ్, శివధర్ రెడ్డిలకు కీలక పదవులు

హనుమంతరావును బీసీ సంక్షేమం, అభివృద్ధి విభాగాలకు ప్రభుత్వ సలహాదారుగా నియమించింది.

అదే విధంగా రాష్ట్ర డీజీపీగా సేవలు పూర్తి చేసుకుని పదవీ విరమణ చేసిన సీనియర్ ఐపీఎస్ అధికారి బత్తుల శివధర్ రెడ్డిని రాష్ట్ర భద్రతా సలహాదారుగా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. శివధర్ రెడ్డి పదవీ విరమణ అనంతరం ఆయనకు మరో కీలక బాధ్యత అప్పగించారు. రాష్ట్ర భద్రతా సలహా దారు గా ఆయన మూడేళ్ల కాలానికి సేవలందించనున్నారు. శివధర్ రెడ్డి కొత్త బాధ్యతల్లో పోలీస్ వ్యవహారాలు, శాంతిభద్రతలు, అంతర్గత భద్రత, నేర నియంత్రణ, మాదకద్రవ్యాల నియంత్రణ, రోడ్డు భద్రత వంటి అంశాలపై ప్రభుత్వానికి సలహాదారుగా వ్యవహరించనున్నారు. ఈ మేరకు అధికారికంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# పోలీస్ శక్తి అంటే గౌరవంగా జీవించడమే

జ్ఞాపకాలు మిగిలాయని డీజీపీ శివధర్ రెడ్డి గుర్తు చేశారు. ఈ సందర్భంగా తనను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిజేశారు.

**- ఫ్రెండ్లీ పోలీస్ విధానం తీసుకొచ్చాం: డీజీపీ శివధర్ రెడ్డి**

పాత పోలీసింగ్ విధానాలతో పోలిస్తే ఇప్పటి పరిస్థితుల్లో పెద్ద మార్పులు వచ్చాయని డీజీపీ శివధర్ రెడ్డి గుర్తు చేశారు. పోలీస్–ప్రజల మధ్య దూరం తగ్గించేందుకు కృషి చేయాలని ఫ్రెండ్లీ పోలీసు విధానం తీసుకువచ్చామని గుర్తు చేశారు.

తెలంగాణ ఉద్యమ సమయంలో పోలీసులపై వచ్చిన అభిప్రాయాల మార్పు కోసం చర్యలు తీసుకున్నామని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్ర డీజీపీగా అవకాశం ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భగా నూతన డీజీపీ సీవీ ఆనంద్‌కి అభినందనలు తెలియజేశారు.

**- శివధర్‌రెడ్డి విశిష్ట సేవలు అందించారు: సీవీ ఆనంద్**

పోలీస్ శాఖలో డీజీపీ శివధర్ రెడ్డి సేవలు అద్భుతం అని కొత్త డీజీపీ సీవీ ఆనంద్ కొనియాడారు. పదవీ విరమణ పొందిన శివధర్‌రెడ్డికి అభినందనలు తెలియజేశారు.శివధర్ రెడ్డి 32 ఏళ్ల పాటు ప్రజలకు విశిష్ట సేవలు అందించారన అన్నారు.నక్సలిజం ప్రభావిత ప్రాంతాల్లో కీలకంగా పని చేశారని చెప్పుకొచ్చారు. పోలీస్ కుటుంబాల కోసం సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. ఆపరేషన్ కగార్ విజయవంతంగా అమలు చేయడంలో సక్సెస్ అయ్యారని, ప్రజలకు పోలీస్ శాఖపై మంచి సందేశం వచ్చే విధంగా పనిచేశారని నూతన డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు.

**- సమిష్టి కృషి వల్లే ఈ స్థాయికి రాగలిగాను**

పోలీస్ సేవా జీవితంలో అనేక సవాళ్లు, ఆనందాలు, అనుభవాలు, జ్ఞాపకాలతో ప్రయాణం చేశానని శివధర్ రెడ్డి తన వీడ్కోలు ప్రసంగంలో తెలియజేశారు.ఈ సందర్భంగా తనను వెన్ను తట్టి ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. 1970–80లలో ఉన్న పోలీసింగ్ పరిస్థితులతో పోల్చితే ప్రస్తుతం పోలీసింగ్‌లో చాలా మార్పులు వచ్చాయని, ఇప్పుడు పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మరోవైపు తెలంగాణ ఉద్యమ సమయంలో పోలీసులపై "తెలంగాణ భావాన్ని అణచివేశారు" అనే అపవాదు ఉందని ఆ దూరాన్ని తగ్గించి ప్రజలు–పోలీసుల మధ్య సాన్నిహిత్యం పెంపొందించడానికి సిటిజన్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేసిన విషయాన్ని డీజీపీ శివధర్ రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ఈ విధానాన్ని నడిపించామని భవిష్యత్తుకు సిద్ధమైన (ఫ్యూచర్ రెడీ) పోలీస్ శాఖను తయారు చేశామని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. తన స్వరాష్ట్రానికి డీజీపీగా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో కీలక బాధ్యతలు అప్పగించినందుకు సీఎంకి ధన్యవాదాలు చెప్పారు. తన గురువులు, సీనియర్లు, సహచరులు, కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.'సమిష్టి కృషి వల్లే ఈ స్థాయికి రాగలిగాను'అని డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. యువ పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ శాఖకు మంచి పేరు తెచ్చేలా పని చేయాలని డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు.

**- సీవీ ఆనంద్ మంచి ఛాలెంజింగ్ అధికారి**

నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించనున్న సీవీ ఆనంద్‌కి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీవీ ఆనంద్ మంచి చాలెంజింగ్ అధికారి అని కొనియాడారు. ఈ వీడ్కోలు కార్యక్రమం తెలంగాణ పోలీస్ శాఖలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది అని కొనియాడారు. శివధర్ రెడ్డి 32 ఏళ్ల సేవలో ప్రజా సేవ, సవాళ్లు, ఆధునిక పోలీసింగ్‌కు చేసిన కృషి ఎన్నో మందికి స్ఫూర్తిగా నిలుస్తాయి అని డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు.

# ప్రభుత్వం భద్రతా సలహాదారుగా శివధర్ రెడ్డి

**హైదరాబాద్** రాష్ట ప్రభుత్వ సలహాదారుగా ఐపీఎస్ అధికారి శివధర్ రెడ్డిని ప్రభుత్వం నియమించింది. రాష్ట్ర డిజిపిగా ఉన్న ఆయన గురువారం పదవీ విరమణ చేసారు. ఈ నేపథ్యంలో ఆయన సేవలను ఉపయోగించుకోవాలని నిర్ణయించిన ప్రభుత్వం భద్రతా సలహాదారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# బీసీ సంక్షేమ & అభివృద్ధి సలహాదారుగా విహెచ్

**హైదరాబాద్** తెలంగాణ ప్రభుత్వంలో కీలక నియామకం జరిగింది. మాజీ రాజ్య సభ్యుడు వి. హనుమంతరావును బీసీ సంక్షేమ ఽ అభివృద్ధి సలహాదారుగా నియమించింది. మంత్రివర్గ హోదాతో సలహాదారుగా బాధ్యతలు అప్పగించింది. రాష్ట్ర ప్రాధాన్యత క్రమంలో ప్రత్యేక స్థానం కల్పించింది.

నెలకు రూ.1 లక్షల లంప్సమ్ జీతం, అదనంగా ప్రత్యేక, సౌకర్య భత్యాలు మంజూరు చేసింది. నివాసానికి ఉచిత గృహం లేదా హౌస్ రెంట్ అలవెన్స్, వాహనం, ఇంధనం కోసం ప్రత్యేక భత్యాలు, మెడికల్ సదుపాయాలు మంత్రుల స్థాయిలో ప్రైవేట్ సెక్రటరీ సహా సిబ్బంది ఏర్పాటు చేసింది. ఖర్చులు బీసీ వెల్ఫేర్ శాఖ బడ్జెట్ నుంచి భరింపు వుంటుంది. ఈ మేరకు జీఓ విడుదల చేసింది. !

# అక్రమ మట్టి తవ్వకాల్లో ఘర్షణ

**– కేతవీరునిపాడు గ్రామ నాయకులు వీఆర్వో పై దాడి**

**నందిగామ** చందర్లపాడు మండలం ముప్పాల గ్రామంలో అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. ఎటువంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు కేతవీరునిపాడు గ్రామ నాయకులు చేస్తున్నారని గ్రామ ప్రజలు తహశీల్దార్ కి సమాచారం ఇచ్చారు. విచారణ నిమిత్తం వీఆర్వో బాబురావు, వీఆర్ఏ నారాయణ లను తహశీల్దార్. పంపించారు. అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు గుర్తించి తవ్వకాలను అడ్డుకున్న వీఆర్వో, వీఆర్ఏలను నీకు చాతనైంది చేసుకోపో అని నాయకులు బెదిరించారు. గ్రామ నాయకులు, అధికారుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.

# పదో తరగతి ఫలితాల్లోనూ ఎదురులేని ఎంజేపీ బీసీ గురుకులాలు

**అమరావతి** టెన్త్ ఫలితాల్లో 96.02 శాతం సాధించి ఎంజేపీ గురుకులాలు స్టేట్ సెకండ్ ప్లేస్ లో నిలిచాయి. 596, 593 మార్కులు నరవాడ ఎంజేపీ స్కూల్ విద్యార్థులు సాధించారు. 100 స్కూళ్లకు గానూ 30 స్కూళ్లలో వంద శాతం ఫలితాలు సాధించారు.

విద్యార్థుల సంఖ్యాపరంగా ప్రభుత్వ పరిధిలో ఉండే గురుకులాల్లో ఎంజేపీదే టాప్ ప్లేస్. ఎంజేపీ గురుకులాలు అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై మంత్రి సవిత హర్షం ప్రకటించారు. విద్యార్థులకు, ఉపాధ్యాయ సిబ్బందికి అభినందనలు తెలిపారు.
బీసీ బిడ్డల విద్యోన్నతికి కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితమే ఈ అత్యుత్తమ ఫలితాలు. సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ కు బీసీ బిడ్డలు, వారి తల్లిదండ్రుల తరపున ధన్యవాదాలని మంత్రి సవిత అన్నారు.

# జర్నలిస్టు హత్య కేసు నిందితులు లొంగుబాటు

**చిత్తూరు**చిత్తూరు జిల్లా, పలమనేరు నియోజకవర్గం, వెంకటగిరి కోట (వి.కోట ) లో మంగళవారం ఉదయం వాకింగ్ చేస్తున్న ఆంధ్రజ్యోతి రిపోర్టార్ జగన్మోహన్ రెడ్డి ని కత్తులతో దాడి చేసి హత్య చేసిన ఉగ్రవాది షేక్ తమీమ్ మరియు సయ్యద్ సుభాన్ లు బెంగళూరు పోలీస్ స్టేషన్ లో లొంగిపోయారు. పోలీస్ అధికారులు ఎంకౌంటర్ చేస్తారన్న భయంతో లొంగిపోయినట్లు సమాచారం.

## కౌలు రైతు కుటుంబానికి ఆర్థిక చేయూత



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జలిగామ గ్రామానికి చెందిన కౌలు రైతు గుడిసె లక్ష్మణ్ కుటుంబానికి ఆర్థిక చేయూత ఫౌండేషన్ సంస్థ సహాయం అందించింది. గత నెలలో మరణించిన లక్ష్మణ్ కుటుంబాన్ని పరామర్శించిన సంస్థ ప్రతినిధులు, 50 కిలోల బియ్యం, 10 రకాల నిత్యావసర సరుకులు మరియు నగదు ఆర్థిక సహాయం అందజేశారు. లక్ష్మణ్ సుమారు 10 ఎకరాల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకుని జీవనం సాగించేవారు. గత సంవత్సరం పంట నష్టాలు మరియు ఆర్థిక ఇబ్బందులు తీవ్రంగా ప్రభావం చూపడంతో ఆయన తీవ్ర మనోవేదనకు గురై మృతి చెందడం గ్రామంలో విషాదాన్ని మిగిల్చింది.మృతుడికి భార్య, ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. వారి కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఆర్థిక చేయూత ఫౌండేషన్ ముందుకు వచ్చి సహాయం అందించింది.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు దుబ్బాసి రమేష్, ఉపాధ్యక్షుడు స్వామి, సభ్యులు మంకిడి కరుణాకర్, దప్పు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కీసరలో ఘనంగా అంగన్వాడీ 'గ్రాడ్యుయేషన్ డే'

**ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధికారిని ( డి డబ్ల్యూ ఓ ) శారద**



కీసర (ప్రశ్న న్యూస్) మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కీసర మండల సెక్టార్ పరిధిలో గురువారం సెక్టార్ లెవెల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా, శిశు అభివృద్ధి అధికారిని( డి డబ్ల్యూ ఓ ) శారద ముఖ్య అతిథిగా హాజరై, చిన్నారుల ప్రతిభను అభినందించారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఆటలు, పాటలు, కథల ద్వారా పూర్వ ప్రాథమిక విద్యను బోధిస్తున్నాం. పూర్వ గణితం ద్వారా మేధస్సును, శారీరక వ్యాయామాల ద్వారా ఆరోగ్యాన్ని, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా రసాస్వాదనను పెంపొందిస్తున్నాం. పిల్లల ఎదుగుదల దశలో పోషకాహారం కీలకమని, గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు."మూడు నుండి ఆరు సంవత్సరాల వయస్సు పిల్లల ఎదుగుదలకు అత్యంత కీలకమైన సమయం. ప్రతి ఒక్కరూ అంగన్వాడీ కేంద్రాల సేవలను ఉపయోగించుకుని పిల్లల భవిష్యత్తుకు పునాది వేయాలి అని అన్నారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా చిన్నారులు చేసిన నృత్యాలు, చెప్పిన కథలు అతిథులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో భాగంగానే గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించారు. ఆరు నెలలు నిండిన చిన్నారులకు అక్షరాభ్యాసం (అన్నప్రాసన వంటి కార్యక్రమాలు) చేపట్టారు. ఈ కార్యక్రమంలో కీసర సెక్టార్ సూపర్వైజర్లు సక్కుబాయి, అంజమ్మతో పాటు అంగన్వాడీ టీచర్లు దుర్గా, సరిత, హంస, రమా, సృజన, లావణ్య, శిల్పా, భాగ్య తదితరులు పాల్గొన్నారు. కీసర పరిధిలోని తల్లులు, కిశోర బాలికలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సత్తా చాటిన నారాయణ విద్యార్థులు



తార్నాక(ప్రశ్న న్యూస్) పదో తరగతి పరీక్షా ఫలితాల్లో తార్నాక నారాయణ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 10వ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి సత్తాచాటారు. వంద శాతం ఫలితాలతో పాటు 600 గాను 590 మార్కులను శాన్వీరెడ్డి సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. జోన్ లో అధిక ఫలితాలను సాధించడంతో పాఠశాలలో విజయోత్సవాలు నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను జిఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం బాల పరమేశ్వర్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌లోనూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పర్వీన్, ఆర్ ఎండ్ డి హెడ్ మనోహర్, అజాద్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహ జయంతి ఉత్సవాలు





యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నృసింహ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. చివరి రోజు జయంతి ఉత్సవాల్లో భాగంగా ఉదయం లక్ష్మీ నరసింహ స్వామి అలంకార సేవ, యాగశాలలో ద్వార తోరణ పూజ, మూర్తి కుంభారాధన, చతుఃస్థానార్చన, లక్ష్మీ నృసింహ సుదర్శన, గరుడ, మూల మంత్ర హోమాలు, ద్వార తోరణ మాషబలి, అనంతరం మహాపూర్ణాహుతి నిర్వహించారు. అలాగే లక్ష్మీ నరసింహుడికి ఏకొత్తర సహస్ర కలశాభిషేకం అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు ఆలయ అర్చకులు. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ కన్నుల పండుగగా నృసింహ జయంతి వేడుకలు నిర్వహించారు.

సాయంత్రం వేదస్వస్తి, నృసింహ ఆవిర్భావం, ఋత్విక్ సన్మానం, మహా నివేదన, తీర్థ ప్రసాద గోష్ఠి తో ఉత్సవ పరిసమాప్తి పలకనున్నారు ఆలయ అర్చకులు.

## వడ్ల కొనుగోలులో జాప్యంపై మాజీ ఎమ్మెల్యే

# గొంగిడి సునిత మహేందర్ రెడ్డి ఆగ్రహం






యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)ముల్కలపల్లిలో రైతుల పక్షాన ధర్నాలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి మండల నాయకులు పాల్గొన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం ముల్కలపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు ప్రక్రియలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యంపై ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రం ప్రారంభించి పది రోజులు గడుస్తున్నా, ఇప్పటివరకు ఒక్క గింజ కూడా కొనకపోవడంపై ఆమె మండిపడ్డారు.గురువారం ముల్కలపల్లి గ్రామంలో పర్యటించిన ఆమె, కల్లాల్లో ఆరబోసిన ధాన్యం కుప్పలను పరిశీలించి రైతుల గోడును విన్నారు. అనంతరం రైతుల పక్షాన ముల్కలపల్లి ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా గొంగిడి సునిత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అడుగడుగునా వంచిస్తోందని, కొనుగోలు కేంద్రాల్లో పది రోజులుగా రైతులు పడిగాపులు కాస్తున్నా పట్టించుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. కనీస ఐకేపీ కేంద్రాల్లో నేటికీ గన్నీ బ్యాగులు (గునె సంచులు), కాంటాలు అందుబాటులో లేకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. ఈరోజు శాంతియుతంగా నిరసన తెలిపామని, రేపటిలోగా కొనుగోళ్లు ప్రారంభించకపోతే వేలాదిమంది రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. రైతుల సమస్యలపై ధర్నా నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని ఆమె మండిపడ్డారు. రైతును రాజు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, నేడు రైతులను రోడ్డు పాలు చేస్తోందని, రైతుల ఉసురు ఈ ప్రభుత్వానికి కచ్చితంగా తగులుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతు నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ వన్ లో భట్రాజు సంఘం ఎన్నికపై వివాదం

## - రద్దు చేయాలని డిమాండ్

- కోరం లేకుండా ఎన్నికలు.? భట్రాజు సంఘంలో ఉద్రిక్తతలు తీవ్రం
- బాహ్య వ్యక్తి అధ్యక్షుడిగా ఎంపిక ఎన్నికలపై పెద్ద ఎత్తున అభ్యంతరాలు
- సభ్యులకు సమాచారం లేకుండా ఎన్నికలు నిర్వహణ రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు
- పారదర్శకత లేకపోవడంతో ఎన్నికలు రద్దు చేయాలన్న డిమాండ్ పెరుగుతోంది





Date: 30-04-2026

To
The Registrar,
Office of the District Registrar and Assurances,
Hyderabad - South.

**Subject: Request to cancel the elections held on March 22, 2026, for the Hyderabad District-1 Branch of the Telangana State Bhatraju Sangham (Reg. No: 1/2015).**

Sir,

We are writing to you on behalf of the Hyderabad District-1 Committee regarding the elections conducted on Sunday, March 22, 2026. We wish to bring the following discrepancies to your immediate attention:

- **Lack of Quorum and Participation:** There are approximately 120 families residing within this district, yet the election was conducted with only 28 members.
- **Member Grievances:** Significant opposition has been expressed by members who were not properly informed about the election proceedings.
- **Ineligibility of Elected Official:** The individual elected as President, Bhaskarani Narendra Raju, belongs to the Medchal-Malkajgiri district rather than Hyderabad District-1, leading to further internal conflict.
- **Violations of Bylaws:** It has been observed that elections across various districts were conducted without proper membership registration, violating established bylaws and resulting in the appointment of individuals who do not reside in their respective districts.

In light of these issues, we formally request that the results of the March 22nd election be declared null and void. We seek a reasonable extension of time to properly register all eligible members and request that fresh elections be conducted under official supervision to ensure a fair and transparent process according to the association's bylaws.

We request you to investigate these matters and announce a new date for the elections.

INWARD SECTION DISTRICT REGISTRAR HYDERABAD (SOUTH)

Yours sincerely,

Hyderabad District-1 Committee Telangana State Bhatraju Sangham

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం హైదరాబాద్ జిల్లా-1 శాఖలో ఇటీవల నిర్వహించిన ఎన్నిక వివాదాస్పదంగా మారింది. మార్చి 22, 2026న జరిగిన ఈ ఎన్నికలను రద్దు చేయాలని ఓంకారం కీర్తి సంతోష్ రాజ్ రిజిస్ట్రార్ మరియు హామీల కార్యాలయానికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. సంఘ ప్రతినిధుల ప్రకారం, ఈ ఎన్నికలు సరైన కోరం లేకుండా నిర్వహించబడినట్లు ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలో సుమారు 120 కుటుంబాలు ఉన్నప్పటికీ, కేవలం 28 మంది సభ్యులతోనే ఎన్నికలు జరపడం పై తీవ్ర అభ్యంతరం వ్యక్తమవుతోంది. పలువురు సభ్యులు ఎన్నికల ప్రక్రియ గురించి ముందస్తు సమాచారం ఇవ్వలేదని ఫిర్యాదు చేయడం గమనార్హం. ఇక అధ్యక్షుడిగా ఎన్నికైన వ్యక్తి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రాంతం వాసి కావడం హైదరాబాద్ జిల్లా-1కు చెందినవారు కాకుండా మెడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు చెందినవారని కమిటీ పేర్కొంది. అదనంగా సంఘ ఉపనిబంధనలను ఉల్లంఘిస్తూ సరైన సభ్యత్వ నమోదు లేకుండానే ఎన్నికలు నిర్వహించారని, తమ జిల్లాల్లో నివసించని వ్యక్తులను బాధ్యతలలో నియమించారని ఆరోపించారు.ఈ నేపథ్యంలో, మార్చి 22న జరిగిన ఎన్నికల ఫలితాలను తక్షణమే రద్దు చేసి, అర్హులైన సభ్యులందరిని నమోదు చేసుకునేందుకు గడువు ఇవ్వాలని కమిటీ కోరింది. అలాగే, అధికారిక పర్యవేక్షణలో పారదర్శకంగా తిరిగి ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేసింది. ఈ అంశంపై విచారణ జరిపి, కొత్త ఎన్నికల తేదీని ప్రకటించాలని జిల్లా రిజిస్ట్రార్‌ను కమిటీ కోరింది.

## ఎస్.ఎస్.సి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యామందిర్ విద్యార్థులు




తార్నాక(ప్రశ్న న్యూస్) తెలంగాణ పదో తరగతి ఫలితాల్లో లాలాపేట్ లోని శ్రీ విద్యామందిర్ పాఠశాల లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం పై పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. పాఠశాలలో టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచుకొని విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లీనా మాధురి మాట్లాడుతూ తమ పాఠశాల కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ఫలితాలు సాధించిందన్నారు. తెలుగు సబ్జెక్ట్ లో తమ విద్యార్థి వంద కు వంద మార్కులు సాధించాడని తెలిపారు. వంద శాతం ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయుల పాత్ర, విద్యార్థుల పాత్ర తోపాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో ఉందన్నారు. స్కూల్ మొదటి టాపర్ జి.ఆశ్రిత్ 562 మార్కులు, రెండవ టాపర్ సిహెచ్ మేఘన 527 మార్కులు, మూడవ పేపర్లు సమీర్ బెగ్, వి.శ్వేత టాప్ మార్కులు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ షరోన్ ప్రియదర్శిని, అధ్యాపకులు నుజహత్ సుల్తానా, కుమారి తో పాటు అధ్యాపకులు పేరెంట్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల్లో టీటీడీ విద్యా సంస్థల

# అత్యుత్తమ ఫలితాలు

**- విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అభినందించిన టిటిడి ఈవో ఎం.రవిచంద్ర, జేఈవో డా.ఎ.శరత్**



తిరుపతి (ప్రశ్న న్యూస్)తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న 9 ఉన్నత పాఠశాలలు గురువారం వెలువడిన పదవతరగతి పరీక్షల ఫలితాల్లో అత్యుత్తమ స్థానం సాధించాయి.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, ఇందుకోసం కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను టిటిడి ఈవో ఎం. రవిచంద్ర, జేఈవో డా.ఎ.శరత్, డిఈవో వెంకట సునీలు అభినందించారు.ఏపీలోని టీటీడీకి చెందిన తొమ్మిది ఉన్నత పాఠశాలల నుండి 558 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాశారు. ఇందులో 524 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తంగా 94 శాతం ఫలితాలు సాధించడం జరిగింది.

ఇందులో ఎస్వీ ఉన్నత పాఠశాలలకు చెందిన కె.ఆమని, ఎస్.పి.బాలికల ఉన్నత పాఠశాలలకు చెందిన ఎస్.గీతికా రెడ్డి 587 మార్కులు సాధించి టాపర్ గా నిలిచారు. ఎస్జీఎస్ హైస్కూల్ కు చెందిన దత్తసాయి చరిష్మ 584 మార్కులు, ఎస్కెఆర్ ఎస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూలు కు చెందిన కె.యోగేష్ 580 మార్కులు సాధించి ఆ పాఠశాలల్లో టాపర్లుగా నిలిచారు.తాటితోపు ఉన్నత పాఠశాల విద్యార్థి పి.జనని 562 మార్కులు సాధించి పాఠశాల టాపర్ గా నిలిచారు. ఓరియంటల్ హైస్కూలు కు చెందిన ఎం.నాగచైతన్య 554 మార్కులు, తిరుమల ఎస్వీ హైస్కూలు కు చెందిన కె.వెంకటక్రిష్ణ 559 మార్కులతో ఆయా పాఠశాలల టాపర్ లు గా నిలిచారు. భీమవరం ఎస్వీ డెఫ్ ప్రత్యేక హైస్కూలు కు చెందిన బి.చైతన్య కు 400 మార్కులకు 375 మార్కులు, తిరుపతి ఎస్వీ డెఫ్ ప్రత్యేక హైస్కూలు కు చెందిన ఇ.శ్రావ్యశ్రీ 400 మార్కులకు 373 మార్కులు సాధించి పాఠశాలల టాపర్ గా నిలిచారు. ఈ రెండు పాఠశాలలు 100 శాతం ఫలితాలు సాధించాయి.టిటిడి ఈవో ఎం.రవిచంద్ర, జేఈవో డా.ఎ.శరత్ నేతృత్వంలో డిఈవో వెంకట సునీలు స్వీయ పర్యవేక్షణలో అన్ని ఉన్నత పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించారు. చదువులో వెనుక బడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి చదివించడంతో ఈ ఫలితాలు సాధ్యం అయ్యాయి. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సమిష్టి కృషితో ఈ ఫలితాల సాధనకు దోహదం చేసింది.

## తిరుమలలో ఘనంగా మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ జయంతి : టిటిడి



తిరుమల (ప్రశ్న న్యూస్) శ్రీ వేంకటేశ్వరస్వామికి అపర భక్తురాలైన మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ 296వ జయంతి ఉత్సవం తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనంలో ఉన్న పద్మావతి పరిణయ మండపంలో గురువారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది.ముందుగా శ్రీవారు ఉభయదేవేరులతో కలిసి తిరుమల మాడవీధుల గుండా ఊరేగింపుగా నారాయణగిరి ఉద్యానవనాల్లోని పద్మావతి పరిణయ మండపానికి చేరుకున్నారు. అనంతరం టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు, ఎస్వీ సంగీత, నృత్య కళాశాల కళాకారులు గోష్ఠిగానం నిర్వహించారు. ఇందులో వెంగమాంబ రచించిన వివిధ సంకీర్తనలను కళాకారులు ఆలపించారు.ఈ సందర్భంగా పుష్పగిరి పీఠాధిపతి శ్రీ విద్యా శంకర భారతి స్వామీజీ అనుగ్రహ భాషణం చేశారు. తరిగొండ వెంగమాంబ సజీవ సమాధి అనే అద్భుతాన్ని మనం చూస్తున్నామని, సజీవ సమాధి అనేది శరీరం ఉన్నప్పటికీ ఆత్మ పరమాత్మతో ఐక్యమయ్యే అత్యున్నత యోగస్థితి అని తెలిపారు. మరణం, చీకటి వంటి భయాలను భగవన్నామస్మరణతో అధిగమించవచ్చని, "ఓం నమో వెంకటేశాయ" అనే అష్టాక్షరీ మంత్రమే మోక్షానికి మార్గమని పేర్కొన్నారు. తిరుమల వంటి దివ్య క్షేత్రానికి రావడం తన పూర్వ జన్మ పుణ్యఫలమని, భగవన్నామస్మరణ ద్వారానే భక్తులు పరిపూర్ణ ఆనందాన్ని పొందగలరని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఎస్టేట్ ఆఫీసర్ సువర్ణమ్మ, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### వెంగమాంబ బృందావనంలో పుష్పాంజలి

తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ బృందావనంలో గురువారం సాయంత్రం టీటీడీ అధికారులు, వెంగమాంబ వంశీకులు పుష్పాంజలి ఘటించారు.

## మేడిపల్లి పీఎస్ పరిధిలో

# వరుస చోరీల నిందితుడు అరెస్ట్

**- రిమాండ్‌కు తరలింపు**



**మేడ్చల్** మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన వరుస ఇళ్ల చోరీల కేసులను మేడిపల్లి పోలీసులు ఛేదించి, అలకుంట్ల ప్రశాంత్ (19) అనే పాత నేరస్తుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.బోడుప్పల్, పీర్జాదిగూడ, కంచన్‌బాగ్, సింగారం ప్రాంతాల్లో రాత్రి వేళల్లో తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాల సహాయంతో పీర్జాదిగూడలో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 2026 ఫిబ్రవరి నెల నుంచి ఈ వరుస చోరీలకు సంబంధించి మేడిపల్లి పీఎస్‌లో మొత్తం 10 కేసులు నమోదు కాగా, అన్నింటిలోనూ ప్రశాంతే నిందితుడిగా గుర్తించారు.గతంలో 2023 సంవత్సరంలో మైనర్‌గా ఉండగానే పలు దొంగతనాల్లో పాల్గొని జువెనైల్ హోమ్‌కు వెళ్లి వచ్చినప్పటికీ, మార్పు లేక మళ్లీ నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి బైక్, ఐఫోన్, సుమారు 40 తులాల వెండి స్వాధీనం చేసుకున్నారు. అతడిని కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు తరలించగా, కేసుపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రీ పద్మావతి అమ్మవారి వసంతోత్సవాలు

**- మే 1న స్వర్ణరథోత్సవం**

**- శేషాచలాన్ని తలపించిన శుక్రవారపుతోట**



**తిరుచానూరు(ప్రశ్న న్యూస్)** శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక వసంతోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మే 1న ఉదయం ఉదయం 9.30 గంటలకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. వసంత ఋతువులో మేషరాశిలో సూర్యుడు ఎక్కువ ప్రకాశవంతంగా ఉంటాడు. సూర్యకిరణాల వేడి వల్ల జీవులకు వ్యాధి బాధలు కలుగుతాయి. శ్రీ పద్మావతి అమ్మవారిని వసంతోత్సవాల ద్వారా ఆరాధించడం వల్ల భక్తులకు శారీరక, మానసిక శాంతి లభిస్తుందని విశ్వాసం.

### వైభవంగా స్నపనతిరుమంజనం..

వసంతోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటలకు అమ్మవారి ఉత్సవర్లను ఆలయం నుండి శుక్రవారపు తోటకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. 2.30 గంటల నుండి స్నపన తిరుమంజనం నిర్వహించారు.

ఇందులో భాగంగా పసుపు, కుంకుమ, పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు అమ్మవారిని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగించనున్నారు.

### శేషాచలాన్ని తలపించిన శుక్రవారపుతోట..

టిటిడి ఉద్యానవన విభాగం డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారపు తోటలో శేషాచలం అడవిని తలపించేలా తీర్చిదిద్దారు. పచ్చని చెట్లు, పుష్పాలు, జంతువుల ఆకృతులు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. ఆవు, దూడ, కోతి, నెమలి, హంసలు, చిలుకలు వంటి రూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఇందులో 300 కేజిల వట్టి వేరు, 500 కేజిల సాంప్రదాయ పుష్పాలు, 15 వేల కట్ ఫ్లవర్స్‌తో వివిధ రకాల ఫలాలు వినియోగించారు. ఇందులో బెంగళూరు, హైదరాబాద్‌కు చెందిన అలంకరణ నిపుణులు, టిటిడి సిబ్బంది ఇందుకోసం పనిచేశారు.ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సంగీత కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మీ, ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, అర్చకులు బాబుస్వామి, సూపరింటెండెంట్లు ముని చెంగ్రాయులు, రమేష్, సురేష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చలపతి, విశేషసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## ప్రజలకు ఇబ్బంది కలగకుండా విద్యుత్ సరఫరా చేయడమే ప్రభుత్వ లక్ష్యం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తట్టుకుని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిరంతరాయంగా కరెంట్ సరఫరా చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజాభవన్లో విద్యుత్ సరఫరా పై ఇంధన శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.?రాష్ట్రంలో భానుడి భగభగలకు తోడు ఇళ్లు, కార్యాలయాల్లో ఏసీలు, కూలర్ల వాడకం విపరీతంగా పెరిగిందని అధికారులు మంత్రికి వివరించారు. దీనికి వ్యవసాయ అవసరాలు కూడా తోడవడంతో గ్రిడ్‌పై ఒత్తిడి పెరుగుతోందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా విద్యుత్ మార్కెట్‌పై ఒత్తిడి ఉన్నప్పటికీ, రాష్ట్ర అవసరాలకు ఏమాత్రం లోటు రాకుండా పవర్ ఎక్స్ఛేంజీల ద్వారా అదనపు విద్యుత్ కొనుగోళ్లు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు.ఆసుపత్రులు, తాగునీటి సరఫరా పథకాలు అత్యవసర సేవలకు విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, జల విద్యుత్ ఉత్పత్తిని సమర్థంగా నిర్వహించాలని సూచించారు.రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున, అన్ని విద్యుత్ సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వివరించారు. ?రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ స్థిరంగా ఉందని, ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు తగిన ఏర్పాట్లు చేశామని అధికారులు మంత్రికి హామీ ఇచ్చారు.పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని, అన్ని వర్గాల వినియోగదారులకు నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాను కొనసాగించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ అగ్ర ప్రాధాన్యమని స్పష్టం చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, క్షేత్రస్థాయి సిబ్బందిని నిరంతరం అప్రమత్తంగా ఉంచాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, జెన్‌కో సీఎండీ హరీష్, ఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి పాటిల్ తదితరులు పాల్గొన్నారు

## ఉస్మానియా జనరల్ హాస్పిటల్లో

# అరుదైన లివర్ ట్రాన్స్ప్లాంటేషన్



**హైదరాబాద్** ఉస్మానియా జనరల్ హాస్పిటల్లో డాక్టర్ఉ అరుదైన లివర్ ట్రాన్స్ప్లాంటేషన్ ను విజయవంతంగా చేసారు. గ్లైకోజెన్ స్టోరేజ్ డిసీజ్తో బాధపడుతున్న 18 నెలల చిన్నారికి... విజయవంతంగా లివర్ ట్రాన్స్ప్లాంటేషన్ చేసారు. 0 కిలోల బరువున్న బాలుడికి విజయవంతంగా లివర్ మార్పిడి చేసారు. తండ్రి లివర్ నుంచి కొంత భాగాన్ని సేకరించి... చిన్నారికి ఉస్మానియా వైద్యుల బృందం అమర్చింది. 4 గంటల పాటు క్లిష్ట శస్త్రచికిత్స కొనసాగింది.ఆరోగ్యశ్రీ పథకం కింద డాక్టర్లు పూర్తిగా ఉచితంగా చికిత్స అందించారు. శస్త్రచికిత్స అనంతరం చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. దేశంలో ప్రభుత్వ రంగంలో ఇలాంటి శస్త్రచికిత్సలు అత్యంత అరుదు అని డాక్టర్లు తెలిపారు. ఉస్మానియా డాక్టర్ల బృందాన్ని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందించారు.

## భావోద్వేదనికి లోనైన సిపి సుదీర్ బాబు.

**ఇబ్రహీంపట్నం** రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం 3వ బెటాలియన్లో ఫ్యూచర్ సిటీలో గౌరవ వందనం స్వీకరించిన కమిషనర్ జి. సుధీర్ బాబు గురువరాం ఇబ్రహింపట్నం 3వ బెటాలియన్లో రిటైర్మెంట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ అందరి సహకారం వల్లే ముందుకు కోన సాగడం జరిగింది. ఈ పెరేడ్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది. దాదాపు 31 సంవత్సరాల కాలం వివిధ హోదలలో పని చేయడం జరిగిందని బావోగ్వేదనికి లోనైయారుర. పని చేయడం మన బాధ్యత ఫలితం అదే వస్తుంది. ప్రతి స్థాయి నుండి మనం చేసే పనిలో ఎత్తు పల్లాలు ఉంటాయి వాటిని అధిగమించి ముందుకు సాగాలి. పోలీస్ శాఖలో ఎవరికి రాని అవకాశాలు నాకు మాత్రమే దక్కాయి. వివిధ కమిషనరేట్ పరిధిలో నాలుగు సార్లు సిపిగా విధులు నిర్వహించడం జరిగింది . పూర్వ రాచకొండ ప్రస్తుత ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ను నెంబర్ వన్ స్థానాన్ని అందిపుచ్చుకున్నాం. క్రైమ్, సైబర్ నేరాలు ,ట్రాఫిక్ నిబంధనలు, మహిళల రక్షణ కల్పించడంలో క్షేత్రస్థాయిలో పనిచేసిన పోలీస్ అధికారుల పాత్ర కీలకం అందరు సమిష్టి కృషితోనే ఫలితాలను సాధించాం అని సిపి సుదీర్ బాబు అన్నారు.

## పదో తరగతి పరీక్ష ఫలితాలలో

# 'విద్యకేంద్ర' విజయకేతనం



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) పదో తరగతి పరీక్ష ఫలితాల్లో నాయుడుపేట పట్టణంలోని విద్యకేంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. గురువారం విడుదలైన ఫలితాల్లో ఈ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. శ్రీనిధి అనే విద్యార్థిని 595 మార్కులతో స్టేట్ ర్యాంకు సాధించడంతో పాటు టౌన్ ఫస్ట్‌గా నిలిచి పాఠశాల కీర్తిని చాటింది.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్ పి. శ్రీనివాసులు రెడ్డి, ప్రిన్సిపాల్ డి. రామిరెడ్డి విజేతలను ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు శాలువాలు కప్పి, నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. యాజమాన్యం వెల్లడించిన ఫలితాల వివరాల ప్రకారం.. సుహాన ఫరహీన 593 మార్కులతో స్టేట్ ర్యాంకు (టౌన్ థర్డ్), పి. సూర్య 591 మార్కులతో స్టేట్ ర్యాంకు టౌన్ ఫస్ట్ సాధించారు. పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూగడిచిన 14 ఏళ్లుగా మా విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణతతో రికార్డు సృష్టిస్తున్నారు. ఈ ఏడాది పరీక్ష రాసిన వారిలో 50 శాతం మంది 500కు పైగా మార్కులు సాధించడం గర్వకారణం అని తెలిపారు. విద్యార్థుల గెలుపులో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులను, ప్రోత్సహించిన తల్లిదండ్రులను వారు అభినందించారు. విద్యార్థుల కేరింతలతో పాఠశాల ప్రాంగణంలో సందడి నెలకొంది.

## పదవ తరగతి ఫలితాల్లో

# విశ్వభారతి ప్రభంజనం

**-594 మార్కులతో ఏ. ప్రణీత రికార్డు..**

**-పట్టణ స్థాయిలో టాప్ గా నిలిచినవిశ్వభారతి హైస్కూల్**

**-ప్రతి ఇద్దరిలో ఒకరికి 500 పైగా మార్కులు**

**-మా విద్యార్థులు నేడు డాక్టర్లు, ఇంజనీర్లుగా స్థిరపడ్డారు**

**-కరస్పాండెంట్ రాజినేని గోపాల్ నాయుడు**



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) పదవ తరగతి ఫలితాల్లో నాయుడుపేట పట్టణంలోని విశ్వభారతి హై స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఘన విజయం సాధించారు. విద్యా ప్రమాణాల్లో తమకు సాటిలేరని నిరూపిస్తూ అత్యుత్తమ మార్కులతో విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రాజినేని గోపాల్ నాయుడు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ హర్షం వ్యక్తం చేశారు.

– విశ్వభారతి క్రమశిక్షణే విజయరహస్యం:కరస్పాండెంట్



రాజినేని గోపాల్ నాయుడు పాఠశాల పూర్వ విద్యార్థుల విజయాలను గుర్తు చేసుకుంటూ ఆయన భావోద్వేగానికి లోనయ్యారు.ఈ ఏడాది మా పాఠశాల విద్యార్థులు విద్యా ప్రమాణాల్లో తమకు సాటిలేరని మరోసారి నిరూపించారని విశ్వభారతి పాఠశాల కరస్పాండెంట్ రాజినేని గోపాల్ నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని ఏ. ప్రణీత 594 మార్కులతో పట్టణ స్థాయిలో రికార్డు సృష్టించగా, కే. లిషిత 590, జి. కావ్య శ్రీ 590, ఏ. హేమన్విత 587, ఎస్. చార్విక 583, కె. ధనుశ్రీ 581లు అసాధారణ ప్రతిభ చాటారని . మొత్తం 54 మంది విద్యార్థుల్లో 27 మంది సగం మంది500 పైచిలుకు మార్కులు సాధించడం మా విద్యా బోధనకు నిదర్శనం అని కొనియాడారు.మా పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు నేడు అత్యున్నత స్థానాల్లో ఉన్నారని . కేవలం మన నాయుడుపేట పట్టణంలోనే ప్రస్తుతం ఆరుగురు డాక్టర్లుగా సేవలందిస్తున్నారు. వేల సంఖ్యలో మా విద్యార్థులు ఇంజనీర్లుగా స్థిరపడటమే కాకుండా, వివిధ ప్రభుత్వ రంగాల్లో ఉన్నత స్థాయి అధికారులుగా రాణిస్తున్నారు. మన దేశంలోనే కాకుండా ఇతర దేశాలు, ఇతర రాష్ట్రాల్లో కూడా డాక్టర్లుగా, ఉపాధ్యాయులుగా, ఇంజనీర్లుగా, మల్టీనేషనల్ కంపెనీల్లో గొప్ప ఉద్యోగాలు చేస్తూ విశ్వభారతి కీర్తిని దశదిశలా చాటుతున్నారుఅని ఆయన పేర్కొన్నారు.నిజమైన ఫలితాలకు నిలయం విశ్వభారతి. ఈ విజయం సాధించేందుకు కృషి చేసిన అధ్యాపక సిబ్బందికి, ఇష్టంతో కష్టపడిన విద్యార్థులకు మాకు ఎల్లప్పుడూ సహకరిస్తున్న తల్లిదండ్రులకు నా హృదయపూర్వక వందనాలు తెలియజేస్తున్నానుఅని గోపాల్ నాయుడు తెలియజేశారు. పాఠశాల సాధించిన ఈ విజయం పట్ల పట్టణ ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సంపాదకీయం

## శ్రమే శక్తి, కార్మికుడే దేశ నిర్మాణ శిల్పి

మహమ్మద్ సుల్తానా ఉమర్
అధ్యక్షురాలు, సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్
సామాజిక ప్రజాసేవకురాలు



**గజ్వేల్ (ప్రశ్న న్యూస్)**

చరిత్ర పుటలు తిప్పితే వినిపించే గీతం
చెమటతో కాదు, రక్తంతో రాసిన కథనం.
కూలి చేతిలో పరికరం మాత్రమే కాదు,
అది పోరాటానికి పుట్టిన జెండా.
దూరపు నేలల్లో గర్జించిన నినాదం
"ఎనిమిది గంటల పని జీవన హక్కు
అని ప్రపంచానికే మార్గం చూపిన
కార్మికుని తొలి స్వరం.
అణచివేతల మధ్య ఎగిసిన అగ్ని,
అది కోపం కాదు న్యాయం కోసం మండిన జ్వాల,
మానవ గౌరవం కోసం సాగిన యుద్ధం.
చెమట చుక్కలు నేలలో కలిసినా,
ఆ కలయికే చరిత్రగా మారింది;
రక్తపు చారలు ఎండిపోయినా,
ఆ గీతలు హక్కులుగా నిలిచాయి.
ఆ పోరాటం పుట్టించింది మే డే---
ఒక రోజు కాదు, ఒక దీపం;
ప్రతి కార్మికుని గుండెలో వెలిగే
"న్యాయం" అనే శాశ్వత జ్యోతి.
నేడు మనం పొందే ప్రతి హక్కు
వారి త్యాగాల ప్రతిఫలం;
ప్రతి విశ్రాంతి గంట
వారి గాయాల జ్ఞాపకం.
అందుకే ఈ రోజు
పూలతో కాదు, గౌరవంతో నమస్కారం,
మాటలతో కాదు, కృతజ్ఞతతో నివాళి.
కార్మికుడి చెమటలో చరిత్ర ఉంది,
కార్మికుడి గుండెలో భవిష్యత్తు ఉంది.
మే డే చెబుతోంది.

## లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థల విజయ దుందుభి ఎస్ ఎస్ సి ఫలితాల్లో నూటికి నూరు శాతం ప్రభంజనం




**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** పదవ తరగతి (ఎస్ఎస్ సి) ఫలితాల్లో ఆల్వాల్ లో ని వెంకటాపూర్ బ్రాంచ్ విద్యాసంస్థల విద్యార్థులు మేరు శిఖర సమానమైన ప్రతిభను కనబరిచి, విజయ కేతనం పోరాడి, ఎగురవేశారు. విద్యార్థుల నిరంతర కృషి, ఉపాధ్యాయుల నిబద్ధత, క్రమశిక్షణతో కూడిన బోధన వెరసి. లిటిల్ ఫ్లవర్స్ కీర్తి కిరీటంలో మరో స్వర్ణ పతకాన్ని చేర్చాయి. మెరిసిన ఆణిముత్యాలు (టాప్ స్కోరర్స్) అక్షరాయుధంతో అద్భుత మార్కులతో పాఠశాల గర్వకారణం గానిలిచిన ధీరులు వనితా, నీదిశ్రీ , శేషంక్, మానస్.వీరి ఫలితాలు పట్ల లిటిల్ ఫ్లవర్స్ విద్య సంస్థ ల చెర్మన్ , కె సదానంద్, ప్రిన్సిపాల్, కె.జ్యోతి సదానంద్ లు హర్షం వ్యక్తం చేస్తూ, ఇది విద్యార్థుల అంకితభావానికి దక్కిన ప్రతిఫలమని గర్వంగా ప్రకటించారు. అంబరాన్నంటిన సంబరాలు ఈ ఆజేయ విజయంతో పాఠశాల ప్రాంగణం వండుగ వాతా వరణాన్ని తలపించింది. పటాసులు పే ల్చి, మిఠాయిలు పంచుకుంటూ విజయసూచక వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో లిటిల్ ఫ్లవర్స్ విద్య సంస్థ ల చేర్మెన్ కె సదానంద్,ప్రిన్సిపాల్ జ్యూతి సదానంద్, ప్రధానోపాధ్యాయులు నాగ జ్యోతి,ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు.

# చెడు అలవాట్లు లేకున్నా క్యాన్సర్ వస్తున్నది.?

## - మనమే కారణం,మనమే పరిష్కారం



మొన్న ఒక వార్త చదివాను. పొగత్రాగని, మద్యం తాగని, ఎటువంటి చెడు అలవాట్లు లేని ఒక యువకుడు క్యాన్సర్ బారిన పడి మరణించాడు. ఆ వార్త చదివిన క్షణం నా గుండె ఆగినట్టనిపించింది. ఏ తప్పూ చేయని ఒక జీవితం అర్ధాంతరంగా ముగిసిపోయింది. ఆ తల్లి ఏడుపు, ఆ కుటుంబం బాధ నన్ను కదిలించాయి. ఆ క్షణంలో నాలో ఒక ప్రశ్న పుట్టింది, ఎందుకు? ఏ తప్పు చేశాడు అతను? జవాబు వెతుకుతూ వెళ్తే వెలువడిన నిజాలు నన్ను మరింత కలవరపెట్టాయి.
అలవాట్లు లేకున్నా క్యాన్సర్ వస్తున్నది. ఇది కేవలం ఒక వ్యక్తి కథ మాత్రమే కాదు. ఇది నేటి భారతదేశంలో, నేటి తెలుగు సమాజంలో, మన ఇళ్ళలో, మన పక్కింట్లో జరుగుతున్న వాస్తవం.

### గణాంకాలు చెప్పే నిజం

ప్రపంచ స్థాయిలో నమోదైన ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసుల్లో పది నుండి ఇరవై శాతం ఎన్నడూ పొగత్రాగని వ్యక్తులలో వస్తున్నాయని పరిశోధనలు చెబుతున్నాయి. అంతర్జాతీయ క్యాన్సర్ పరిశోధన సంస్థ గాలి కాలుష్యాన్ని మానవులలో నిరూపితంగా క్యాన్సర్ కలిగించే కారకంగా అధికారికంగా గుర్తించింది. అన్ని క్యాన్సర్ కేసుల్లో నలభై శాతం పర్యావరణ కారణాల వల్లనే వస్తున్నాయని తాజా అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. భారతదేశంలో నిషేధించబడిన పురుగుమందులు ఇంకా నేల, భూగర్భ జలాల్లో అనుమతించిన పరిమితులను మించి లభిస్తున్నాయని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. పంజాబ్ రాష్ట్రంలో విపరీతమైన పురుగుమందుల వాడకం తర్వాత క్యాన్సర్ కేసులు అమాంతం పెరిగాయని వైద్య నివేదికలు వెల్లడించాయి. పరీక్షించిన బాటిల్ నీటి నమూనాల్లో ఎనభై శాతానికి పైగా పురుగుమందు అవశేషాలు అనుమతించిన మోతాదును మించి కనుగొనబడ్డాయి. ఇవి కేవలం సంఖ్యలు మాత్రమే కాదు. ఇవి మన చుట్టూ జీవిస్తున్న మనుషులు.
పంచభూతాలు కలుషితమయ్యాయిమన పూర్వులు చెప్పారు, భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం ఈ పంచభూతాలు స్వచ్ఛంగా ఉంటే మనిషి ఆరోగ్యంగా ఉంటాడని. ఈ రోజు ఆ పంచభూతాలు అన్నీ కలుషితమయ్యాయి. మనం పీల్చే గాలిలో వాహనాల పొగ, కర్మాగారాల విష వాయువులు, నిర్మాణాల దుమ్ము కలిసిపోయాయి. ఆ సూక్ష్మ కాలుష్య కణాలు మన ఊపిరితిత్తుల లోపలికి చేరి కణాల్లో మార్పులు కలిగిస్తున్నాయి. ఇళ్ళలో వాడే కొన్ని నిర్మాణ సామగ్రి నుండి వెలువడే రాడాన్ అనే అదృశ్య వాయువు పొగత్రాగని వారిలో ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు అతిపెద్ద కారణంగా నిలుస్తున్నది.మనం తాగే నీరు ఎక్కడి నుండి వస్తున్నది? పొలాల నుండి ఇంకిన రసాయనాలు, పారిశ్రామిక వ్యర్థాలు, నిషేధించబడిన పురుగుమందులు భూగర్భ జలాలను కలుషితం చేస్తున్నాయి. ఆ నీరు మన నోటిలోకి వెళ్తున్నది. మన పిల్లలు తాగుతున్నారు.మనం తినే కూరగాయలు, పళ్ళు రసాయన ఎరువులతో పండించబడుతున్నాయి. నూనెలు కల్తీ అవుతున్నాయి. పసుపు, మిరియాలు, ఉప్పు వంటి నిత్యావసర వస్తువుల్లో హానికరమైన రంగులు, రసాయనాలు కలుపుతున్నారు. అంతేకాదు, మనం వాడే ప్లాస్టిక్ సీసాలు, వంట పాత్రలు నుండి కూడా సూక్ష్మ రసాయన కణాలు మన ఆహారంలో కలుస్తున్నాయి. వంటగదిలో రోజూ పొగకు గురయ్యే మహిళలు ప్రత్యేకంగా ఊపిరితిత్తుల క్యాన్సర్ ముప్పు ఎదుర్కొంటున్నారు.నేల కూడా విషపూరితమవుతున్నది. దశాబ్దాల తరబడి వేసిన రసాయన ఎరువులు, పురుగుమందులు నేల నిర్మాణాన్ని నాశనం చేశాయి.



ఆ నేలలో పండిన ధాన్యంలో పోషకాలు తగ్గాయి, విష రసాయనాలు పెరిగాయి.చిన్నపిల్లలు కూడా బలవుతున్నారుఇది అత్యంత గుండె కోతకు గురిచేసే వాస్తవం. ఏ తప్పూ ఎరుగని చిన్నపిల్లలకు, పసికూనలకు కూడా క్యాన్సర్ వస్తున్నది. తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండే పర్యావరణ విషాలు శిశువుపై ప్రభావం చూపిస్తున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఏ నేరం చేయని బాలలు రోగాల బారిన పడుతున్నారు అంటే మనం నివసించే పర్యావరణం ఎంతగా విషపూరితమైపోయిందో అర్థమవుతున్నది.

### అలవాట్లు మానడం ఆపకూడదు

కొంత మంది యువత ఈ మాటలు చదివి తప్పుగా అర్థం చేసుకోవచ్చు.
అలవాట్లు లేకున్నా క్యాన్సర్ వస్తే మానడం దేనికని. ఇది చాలా ప్రమాదకరమైన ఆలోచన. పొగత్రాగే వారికి క్యాన్సర్ ముప్పు పది నుండి ముప్పై రెట్లు అధికంగా ఉంటుంది. అలవాట్లు ఉంటే పర్యావరణ కాలుష్యం తో పాటు వాటి ప్రభావం కూడా కలిసి శరీరాన్ని చాలా వేగంగా నాశనం చేస్తుంది. కాబట్టి అలవాట్లు మానుకోవడం అత్యవసరం. పర్యావరణ కాలుష్యం వేరు, అలవాట్ల హాని వేరు. రెండూ కలిస్తే శరీరానికి రక్షణ లేకుండా పోతుంది.

### మనమే కారణం, మనమే పరిష్కారం

ఈ పరిస్థితికి ప్రకృతి కారణం కాదు. మనమే కారణం. మన అత్యాశ, మన అజ్ఞానం, మన నిర్లక్ష్యం ఈ దుస్థితిని తెచ్చాయి. అభివృద్ధి పేరిట అడవులు నరికాం. దిగుబడి పేరిట పొలాల్లో విషాలు చల్లాం.
సౌకర్యం పేరిట ప్లాస్టిక్ నింపాం. లాభాల పేరిట కర్మాగారాల విషాలు నదుల్లో వదిలాం.ఇప్పుడు ఆ విషాలు తిరిగి మన శరీరాల్లోకి వస్తున్నాయి. ఇది మన తప్పిదానికి ప్రకృతి ఇస్తున్న జవాబు.కానీ ఇంకా ఆశ ఉన్నది. మనమే కారణమైతే మనమే పరిష్కారమూ కావచ్చు.

### ఆయుర్వేదం చూపించే దారి

మన పూర్వులు వేల సంవత్సరాల క్రితమే చెప్పారు. ప్రకృతికి దగ్గరగా జీవించమని. మొక్కలు నాటమని. స్వచ్ఛమైన ఆహారం తినమని. సేంద్రియ వ్యవసాయం చేయమని. అది కేవలం సంప్రదాయం మాత్రమే కాదు, అది జీవన విజ్ఞానం.ఇంటి చుట్టూ తులసి, వేప, మునగ, గోరింట, అరటి, పనస వంటి మొక్కలు నాటడం వల్ల గాలి స్వచ్ఛత పెరుగుతుంది. తులసి మరియు వేప గాలిలోని హానికారమైన కణాలను శుద్ధి చేసే గుణం కలిగి ఉంటాయని ఆయుర్వేదం చెప్పింది, నేడు శాస్త్రం కూడా ధృవీకరిస్తున్నది.మన కూరగాయలు మనమే పండించుకోవాలి. సేంద్రియ ఎరువులు వాడాలి. నూనెలు, పసుపు, మిర్చి, ధాన్యం మనమే తయారు చేసుకోవాలి లేదా నమ్మకమైన సేంద్రియ రైతుల నుండి తీసుకోవాలి. వర్షపు నీటిని సేకరించి వాడుకోవాలి. ప్లాస్టిక్‌ను వీలైనంత తగ్గించాలి. ఇల్లు, పరిసరాలు పచ్చగా ఉంచుకోవాలి.ఇవి చిన్న చిన్న అడుగులు, కానీ ఈ అడుగులే మన జీవితాలను కాపాడతాయి.

### మేల్కొనండి, మేల్కొలపండి

ఈ వ్యాసం చదివిన మీకు ఒక విన్నపం. మీ ఇంట్లో ఒక్క మొక్క నాటండి. ఒక్క సేంద్రియ కూరగాయ పండించండి. ఒక్కసారి నీళ్ళ నాణ్యత తనిఖీ చేయించుకోండి. మీ పిల్లలకు ప్రకృతి విలువ నేర్పండి. ఈ సందేశాన్ని మీ కుటుంబానికి, స్నేహితులకు చేరవేయండి.ఒక్క చెట్టు నాటడం ఒక పుణ్యమైతే, ఒక్క జీవితాన్ని కాపాడడం అంతకంటే పెద్ద పుణ్యం. నేటి యువత అర్ధాంతరంగా క్యాన్సర్ బారిన పడుతున్నది అంటే అది మన అందరి బాధ్యత. మన చేతల వల్ల పర్యావరణం దెబ్బతింటే, మన చేతులతోనే దాన్ని సరిచేయగలం.ప్రకృతి మనకు ఏమీ అడగదు. స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహారం ఇస్తుంది. మనం దాన్ని కాపాడితే అది మనల్ని కాపాడుతుంది. ప్రకృతికి దూరమైన రోజు నుండే మన ఆరోగ్యం దూరమైంది. ప్రకృతికి తిరిగి చేరుకున్న రోజు నుండే మన ఆరోగ్యం తిరిగి వస్తుంది.
ఇది ఆయుర్వేదం చాటిన శాశ్వత సత్యం. ఇది నేటి శాస్త్రం నిరూపించిన వాస్తవం. ఇది ప్రకృతి మనకు ఇస్తున్న హెచ్చరిక.మేల్కొనండి. మీ పిల్లలను కాపాడుకోండి.
ప్రకృతిని రక్షించండి.



సింహాచలం లక్ష్మణస్వామి
(వ్యవస్థాపక అధ్యక్షుడు, ఆయుర్వేద పరంపరమూలికా వైద్య మహా సంఘం)
కవి, రచయిత, ప్రకృతి ప్రేమికుడు
హైదరాబాద్ సెల్ : 9908289830

# భక్తి--శాస్త్ర--శిల్ప సమ్మేళనం: శ్రీ వేదనారాయణ స్వామి దివ్యక్షేత్రం

## - మత్స్యావతార మహిమతో వెలుగొందుతున్న నాగలాపురం ఆలయం



నాగలాపురం (ప్రశ్న న్యూస్) ఆధ్యాత్మికత, శిల్పకళ, శాస్త్రజ్ఞానంతో నిండిన పవిత్ర క్షేత్రం నాగలాపురం. ఇక్కడ విరాజిల్లుతున్న శ్రీ వేదనారాయణ స్వామివారి ఆలయం భక్తులకు ఆధ్యాత్మికతను మరింత ప్రసాదించే దివ్యస్థలంగా ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయం పౌరాణిక వైభవంతో మరింతగా భక్తులను ఆకర్షిస్తోంది. ప్రతిరోజూ వివిధ రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుంటూ ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందుతున్నారు. ఇక్కడ జరుగుతున్న పూజలు, సేవలు భక్తుల్లో భక్తి భావాన్ని మరింతగా పెంపొందిస్తున్నాయి.

### మత్స్యావతార మహిమ

సోమకాసురుడు వేదాలను అపహరించగా లోకం అజ్ఞానాంధకారంలో మునిగిపోయింది. దేవతల ప్రార్థనలతో శ్రీమహావిష్ణువు మత్స్యావతారాన్ని ధరించి అసురుని సంహరించి వేదాలను తిరిగి బ్రహ్మకు అందజేశాడు. ఆ దివ్య ఘట్టం జరిగిన ప్రదేశమే నాగలాపురమని భక్తుల విశ్వాసం. మహాలక్ష్మి, పరమేశ్వరుడు మత్స్యరూపంలోని శ్రీహరిని దర్శించారని చెప్పబడటంతో ఈ క్షేత్రం "హరికాంతపురం"గా ప్రసిద్ధి చెందింది.

### శిల్పకళా వైభవం

పంచప్రాకారాలు, సప్తద్వారాలు, నాలుగు వైపులా గోపురాలతో ఆలయం అద్భుతంగా నిర్మించబడింది. పల్లవుల నిర్మాణ శైలి, శ్రీకృష్ణదేవరాయల అభివృద్ధి కలగలసి ఈ ఆలయాన్ని విశిష్టంగా నిలబెట్టాయి. నాలుగు ద్వారాలకు విభిన్న ద్వారపాలకులు ఉండటం అరుదైన విశేషం. ఉప ఆలయాల్లో లక్ష్మీనరసింహ, కోదండరామ, హయగ్రీవ స్వామివారు భక్తులకు దర్శనమిస్తారు.

### సూర్యకిరణాల అద్భుతం


ప్రతి సంవత్సరం సూర్యకిరణాలు గర్భగుడిలోని మూలవిరాట్‌ను తాకడం ఈ ఆలయ విశేషం. పాదాలు, నాభి, శిరస్సును వరుసగా స్పృశించే ఈ దివ్య దృశ్యం శిల్పవిజ్ఞానానికి నిలువెత్తు నిదర్శనం. ఈ ఘట్టాన్ని "సూర్యపూజోత్సవం"గా భక్తి భరితంగా నిర్వహిస్తారు.

### దివ్య దర్శనం

మత్స్యనారాయణ స్వామివారి దర్శనం కేతు దోష నివారణకు, విద్యాభివృద్ధికి శ్రేయస్కరమని భక్తులు విశ్వసిస్తున్నారు. స్వామివారిని భక్తిశ్రద్ధలతో శరణు కోరిన వారికి శత్రు బాధలు తొలగుతాయని పురాణాలు తెలియజేస్తున్నాయి.

### నిత్య కైంకర్యాలు

ప్రతి రోజు నైవేద్యాలు సమర్పించి భక్తులకు ప్రసాదం అందిస్తున్నారు. టీటీడీ ఆధ్వర్యంలో ఉచిత అన్నప్రసాదం నిర్వహించబడుతూ భక్తులకు ఆధ్యాత్మిక తృప్తిని అందిస్తోంది.



### ఉత్సవాల వైభవం

ప్రతి శనివారం అభిషేకం, సంవత్సరంలో సూర్యపూజోత్సవాలు, తెప్పోత్సవాలు, బ్రహ్మోత్సవాలు, పుష్పయాగం, పవిత్రోత్సవాలు భక్తి పరవశంలో నిర్వహించబడుతున్నాయి. మత్స్యజయంతి సందర్భంగా మత్స్యకారులు దీక్షలతో స్వామివారిని దర్శించుకోవడం ఈ క్షేత్ర ప్రత్యేకతగా నిలుస్తోంది.

### ఆధ్యాత్మిక వారసత్వానికి చిరునామా

1967లో టిటిడిలో విలీనం అయిన ఈ ఆలయం అప్పటి నుండి టీటీడీ ఆధ్వర్యంలో అభివృద్ధి చెందుతోంది. 1971, 2008లో మహాసంప్రోక్షణలు నిర్వహించగా, 2026 ఫిబ్రవరిలో మహా కుంభాభిషేకం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ పరిసరాల్లో రామాయణం, మహాభారతం, మత్స్యావతార ఘట్టాలను ప్రతిబింబించే అద్భుత శిల్పాలు భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తున్నాయి.

## అన్న ప్రేమ వ్యవహారంలో చిక్కుకుని
# మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

**వికారాబాద్** ఎస్పీ కార్యాలయంలో ఏఆర్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తూ, స్థానికంగా ఒక గదిలో అద్దెకు ఉంటున్న ధారూరు ప్రాంతానికి చెందిన దేగావత్ తులసీబాయి(23) అనే యువతి అత్మహత్య చేసుకుంది.మృతురాలి అన్న రాజు ఓ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్గా పనిచేస్తూ, అదే ఆసుపత్రిలో పనిచేస్తున్న మౌనిక అనే యువతిని ఏడాది కాలంగా ప్రేమిస్తూన్నాడు. ఆమెను తన చెల్లి గదిలోనే ఉంచాడు.

ప్రేమికుల మధ్య గొడవలు జరిగి మౌనిక వెళ్లిపోయింది. అయితే గతంలో దిగిన ఫోటోలు పంపి మౌనికను రాజు బెదిరిస్తున్నాడు. దీంతో రాజు తనను వేధిస్తున్నాడని అందుకు అతని కానిస్టేబుల్ చెల్లి కూడా సహకరిస్తుందని మౌనిక వికారాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. తన అన్న ప్రేమ వ్యవహారం వల్ల తాను ఇబ్బంది పడాల్సి వస్తుందని మనస్తాపంతో తులసిబాయి ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తులసీబాయి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఫెయిలవుతానని
# తనువు చాలించింది

**- కానీ.. పాసయింది..**

**మెదక్** పదవ తరగతి స్ ఫలితాల్లో ఫెయిల్ అవుతానని భయంతో బాలిక ఆత్మహత్య చేసుకుంఇ. ఫలితాల్లో బాలికకు 1బబి క్లాస్ మార్కులు వచ్చాయి. మెదక్ జిల్లా పాద్చున్పల్లి గ్రామంలో పదవ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అవుతానని భయంతో సాయి ప్రియ ఈ నెల 24వ తేదీన ఆత్మహత్య చేసుకుంది. బుధవారం విడుదలైన ఫలితాల్లో బాలికకు 480 మార్కులు వచ్చాయి. దాంతో తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమైయారు.

# సోషల్ మీడియా తీర్పే ఫైనలా..?

- అన్‌ఫాలోలే రాజకీయ భవిష్యత్తుకు సంకేతమా..?
- రాఘవ్ చద్దాకి కొత్త పరీక్ష..
- పార్టీ మారిన కొన్ని గంటల్లోనే ఇన్‌స్టాలో 10 లక్షలకు పైగా అన్ ఫాలో...చెడ్డ రాజకీయాలు..!
- ఫేక్ ఫాలోవర్లను క్రియేట్ చేసే ప్రయత్నాలు..

.దేశ రాజకీయాల్లో యువ నాయకత్వానికి ప్రతీకగా ఎదిగిన రాఘవ చద్దా తాజా పరిణామాలతో మరోసారి చర్చల్లో నిలిచారు. ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి భారతీయ జనతా పార్టీలో చేరిన కొద్ది గంటల్లోనే సోషల్ మీడియా (ఇన్‌స్టాగ్రామ్) 10 లక్షలకుపైగా ఫాలోవర్స్ అన్‌ఫాలో చేయడంపై రాజకీయంగా చర్చనీయాంశమైంది. దీనిని కేవలం డిజిటల్ పరిణామంగా గాక ప్రజాభిప్రాయంలో వచ్చిన ప్రతిస్పందనగా భావించాల్సిన పరిస్థితి. నేటి రాజకీయాల్లో సోషల్ మీడియా ప్రజా అనుసంధానానికి నాయకులకు ప్రధాన వేదికగా మారిన నేపథ్యంలో, ఈ తరహా భారీ అన్‌ఫాలోలు విశ్వాసంలో వచ్చిన చీలికను స్పష్టంగా చూపిస్తున్నాయి.చద్దా ఎదుగుదలకు యువతే ప్రధాన బలం. పార్లమెంటరీ చర్చల్లో చురుకుదనం, మీడియా కమ్యూనికేషన్ నైపుణ్యం, పట్టణ యువతతో సాన్నిహిత్యం వంటి అంశాలు అతనికి ప్రత్యేక గుర్తింపునిచ్చాయి. అలాంటి నాయకుడిపై ఒక్కసారిగా డిజిటల్ వ్యతిరేకత వెల్లువెత్తడం, యువత రాజకీయ ఆలోచనల్లో వస్తున్న మార్పుకు సంకేతంగా చూడాలి. పార్టీ మార్పు రాజకీయాల్లో సాధారణమే అయినప్పటికీ, సిద్ధాంతపరమైన స్పష్టత లేకుండా జరిగితే అది అవకాశవాదంగా ముద్రపడే ప్రమాదం ఉంది. ఈ సందర్భంలో అన్‌ఫాలోల సంఖ్య, యువతలో పెరుగుతున్న విలువాధారిత రాజకీయ అవగాహనను ప్రతిబింబిస్తోంది.రాజకీయ నమ్మకానికి తక్షణ కొలమానంగా సోషల్ మీడియా .. సోషల్ మీడియా ఇప్పుడు కేవలం ప్రచార సాధనం కాదు, అది రాజకీయ నమ్మకానికి తక్షణ కొలమానం. ఎన్నికల ముందు సర్వేలు, జనసభలు ఎంత ప్రాధాన్యం కలిగి ఉన్నాయో, ఇప్పుడు డిజిటల్ స్పందన కూడా అంతే ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా పట్టణ, మధ్యతరగతి, చదువుకున్న యువతలో అభిప్రాయాల మార్పు వేగంగా ప్రతిఫలిస్తోంది. ఒక నాయకుడి నిర్ణయం నచ్చకపోతే వెంటనే అన్‌ఫాలో చేయడం ద్వారా అసమ్మతి వ్యక్తం చేసే సంస్కృతి బలపడుతోంది. ఇది భవిష్యత్ రాజకీయ ప్రచార శైలిని కూడా మార్చే సూచన.ప్రజా విశ్వాసంతో ముడిపడుతున్నాయి?జాతీయ రాజకీయాల దృష్టిలో ఈ పరిణామం మరింత ప్రాధాన్యం సంతరించుకుంటోంది. పార్టీ మార్పులు ఇప్పటి వరకు వ్యూహాత్మకంగా మాత్రమే పరిగణించబడ్డాయి. కానీ ఇప్పుడు అవి ప్రజా విశ్వాసంతో ముడిపడుతున్నాయి. ఒకవైపు పాత మద్దతుదారులు దూరమవడం, మరోవైపు కొత్త పార్టీలో పూర్తి స్థాయి ఆమోదం ఆలస్యమవడం రెండు పడవల మధ్య పరిస్థితిని సృష్టించే ప్రమాదం ఉంది. ముఖ్యంగా పంజాబ్ వంటి ప్రాంతాల్లో చద్దా వ్యక్తిగత ఇమేజ్ దెబ్బతింటే, అది స్థానిక రాజకీయ సమీకరణాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే సోషల్ మీడియా ప్రతిస్పందనలను పూర్తిగా తుది తీర్పుగా పరిగణించడం సరైంది కాదు. రాజకీయాల్లో సంస్థాగత బలం, కేడర్ మద్దతు, నాయకత్వానికి దగ్గరదనం, వ్యూహాత్మక ప్రాధాన్యత వంటి అంశాలు ఇప్పటికీ కీలక పాత్ర పోషిస్తాయి. అయితే బీజేపీ వంటి జాతీయ పార్టీలో నాయకుడి స్థానం కేవలం ఫాలోవర్స్ సంఖ్యలపై ఆధారపడదు. కానీ డిజిటల్ ప్రతికూలతను నిర్లక్ష్యం చేయడం కూడా ప్రమాదకరం.విశ్వాసం కోల్పోవడం క్షణాల్లోనే.. నిలబెట్టుకోవడమే కష్టం...ఏది ఏమైనప్పటికీ ప్రజల విశ్వాసం సంపాదించడం కష్టం, కోల్పోవడం మాత్రం క్షణాల్లో జరుగుతుందన్న విషయాన్ని తాజాగా ఇన్‌స్టాగ్రామ్ లో చద్దా అన్‌ఫాలోల ఘటన ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తోంది. డిజిటల్ యుగంలో నాయకులు తీసుకునే ప్రతి నిర్ణయం వెంటనే ప్రజా పరిశీలనకు లోనవుతోందని తెలియజేసింది. కాబట్టి స్పష్టమైన రాజకీయ ధోరణి, విలువలపైన నిలబడే ధైర్యం, ప్రజలతో నిరంతర కమ్యూనికేషన్ వంటివే భవిష్యత్ నాయకత్వానికి పునాది. చద్దా గానీ మరెవరైనా గానీ ముఖ్యంగా సోషల్ మీడియాను ప్రధాన వేదికగా చేసుకుని రాజకీయాల్లో ఎదిగే వారి ముందు ఉన్న సవాలు కూడా ఇదే. డిజిటల్ దూరాన్ని తగ్గించి, వాస్తవ రాజకీయాల్లో తన స్థిరత్వాన్ని నిరూపించగలగడం. చద్దా విషయంలో అదే జరిగితే ఈ అన్‌ఫాలోల తుఫాను తాత్కాలికమే అవుతుంది; లేకపోతే అది రాజకీయ ప్రయాణంలో దీర్ఘకాల ప్రభావం చూపే మలుపుగా మిగిలిపోతుంది.చెడ్డ రాజకీయాలు..! ఫేక్ ఫాలోవర్లను క్రియేట్ చేసే ప్రయత్నాలు..అయితే రాఘవ్ చద్దా తన ఇన్‌స్టా లో అన్ ఫాలో అయిన వారి సంఖ్యను కొంత వరకైనా రికవర్ అయినట్లు చూపించుకుని తనకు ప్రజాధరణ తగ్గలేదని నిరూపించుకోవడం కోసం నానా తంటాలు పడుతున్నారు. ఫేక్ ఫాలోవర్లను క్రియేట్ చేస్తున్నారని తాజాగా కొందరు అతని ఫేక్ లేదా కృత్రిమంగా తయారు చేస్తున్న ఫాలోవర్ల వివరాలను వీడియోలు తీసి సామాజిక మాధ్యమాల ద్వారా నిరూపిస్తుండడం అతని ఇమేజ్‌ను మరింత డామేజ్ చేస్తోంది.

## వీఆర్‌ఓపై టిడిపి నేత
# ,అతని కుటుంబం దాడి

**కైకలూరు** అక్రమ లేఅవుట్ ను అడ్డుకున్న వీఆర్ఓ పై టిడిపి నేత ,అతని కుటుంబం దాడి కి దిగారు. మండవల్లి మండలం పులపర్రు గ్రామంలో ఘటన జరిగింది. పులపర్రు గ్రామంలోని మోటూరు కాలువ మార్జిన్ ను టిడిపి నేత ముంగర ఏడుకొండలు పూడ్చేసి అక్రమ లే అవుట్ వేస్తున్నారు. ఎమ్మార్వో ఆదేశాలతో అక్రమ లే అవుట్ ను అడ్డుకునేందుకు పులపర్రు వీఆర్వో వెంకటేష్ వెళ్లారు. వెంకటేష్ పై టిడిపి నేత ఏడుకొండలు , అతని అనుచరులు దాడి చేసారు. ఎప్పటికైనా నిన్ను చంపేస్తామని వీఆర్వోను బెదిరించారు. నా విధులను ఆటంకపరిచి నన్ను చంపుతామని బెదిరించిన వారి దగ్గర నుండి నాకు ప్రాణహాని ఉందని వీఆర్వో వెంకటేష్ పిర్యాదు చేసాడు. కైకలూరు ప్రభుత్వాసుపత్రిలో చేరాడు.

## సికిద్రాబాద్‌లో
# సమ్మర్ క్యాంప్ ప్రారంభం

**సికింద్రాబాద్** సికింద్రాబాద్ జోన్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ కార్యక్రమం అంబర్పేట్ ప్లే గ్రౌండ్లో ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ , అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ , ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాజీ రాజ్యసభ సభ్యుడు వి హనుమంతరావు పాల్గొని జెండా ఊపి సమ్మర్ క్యాంపు ప్రారంభించారు . ఈ సందర్భంగా వి హనుమంతరావు మాట్లాడుతూ ఉచిత వేసవి శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోచర్లకు జీతాలను పెంచాలని కోరారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు.

# మే డే 2026, కార్మికుల కన్నీళ్లు ఇంకా ఆరలేదు

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మే 1, 2026 నెత్తురు చిందించి పుట్టిన సెలవు 1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో లక్షలాది కార్మికులు వీధుల్లోకి వచ్చారు. వారి డిమాండ్ ఒక్కటే రోజుకు ఎనిమిది గంటల పని. అప్పట్లో పన్నెండు నుంచి పదహారు గంటలు పని చేయించేవారు. మే 4న హేమార్కెట్ చౌకలో జరిగిన పోలీసు కాల్పుల్లో పలువురు కార్మికులు చనిపోయారు. ఆ రక్తపాతం నుంచే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే జన్మించింది. 1889లో అంతర్జాతీయ సామ్యవాద సమావేశం మే 1ని అధికారికంగా కార్మిక దినంగా ప్రకటించింది. నేడు నూట అరవై కి పైగా దేశాలు ఈ రోజును జాతీయ సెలవుగా పాటిస్తున్నాయి. మే డే జన్మించి నేటికి నూట ముప్పై ఏడు సంవత్సరాలు గడిచాయి. అయినా ఆ రోజు కార్మికులు కోరుకున్న న్యాయం నిజంగా వచ్చిందా? ఆ ప్రశ్నే ఈ వ్యాసపు ప్రాణం. కార్మికుడు అంటే కేవలం పని మనిషి మాత్రమే కాదు సాధారణంగా కార్మికుడు అంటే కర్మాగారంలో పని చేసే వ్యక్తి మాత్రమే అని అనుకుంటాం. కానీ అది సత్యం కాదు. వ్యవసాయ కూలీ, నిర్మాణ కార్మికుడు, వలస కూలీ, వీధి వ్యాపారి, స్వయంచాలక వాహన చోదకుడు, మత్స్యకారుడు, ఇంటి పని మనిషి, బీడీ కార్మికురాలు, చెత్త ఏరుకునే వ్యక్తి, వీరందరూ కార్మికులే. అంతర్జాతీయ కార్మిక సంస్థ నిర్వచనం ప్రకారం, శరీర శ్రమతో లేదా నైపుణ్యంతో జీవనోపాధి పొందే ప్రతి వ్యక్తీ కార్మికుడే.భారతదేశంలో మొత్తం కార్మికుల సంఖ్య యాభై కోట్లకు పైగా ఉంది. వీరిలో వ్యవసాయ రంగంలో నలభై ఆరున్నర కోట్లు, నిర్మాణ రంగంలో ఐదు కోట్ల పదిలక్షలు, వలస కూలీలు ఆరు కోట్లకు పైగా, అంతర్జాలం ద్వారా పని చేసే కార్మికులు మూడు కోట్ల ఇరవై లక్షలు ఉన్నారు. వీరిలో తొంభై మూడు శాతం మంది అసంఘటిత రంగంలో ఉన్నారు. వారికి నిర్దిష్ట వేతనం లేదు, భవిష్యనిధి లేదు, పింఛను లేదు. ఒక రోజు పని లేకుంటే ఆ రోజు పొట్ట మాడుతుంది. ఈ వాస్తవాన్ని మనం మర్చిపోతున్నాం. సంఖ్యలు మాట్లాడుతున్నాయి.

### వినడానికి సిద్ధంగా ఉన్నామా.?


గణాంకాలు చల్లగా కనిపిస్తాయి. కానీ ఆ ప్రతి సంఖ్య వెనక ఒక కుటుంబం, ఒక వేదన, ఒక ఆశాభంగం ఉంటుంది. జాతీయ నమూనా సర్వే సంస్థ 2022-23 నివేదిక ప్రకారం భారతదేశంలో నలభై ఎనిమిది శాతం కార్మికులకు నెలకు పదివేల రూపాయల కంటే తక్కువ వేతనం లభిస్తోంది. అంటే రోజుకు మూడు వందల ముప్పై మూడు రూపాయల కంటే తక్కువ. ఒక కిలో కూరగాయలకే అరవై నుంచి ఎనభై రూపాయలు అయ్యే రోజుల్లో మూడు వందల ముప్పై మూడు రూపాయలతో కుటుంబాన్ని ఎలా పోషించాలి.?జాతీయ నేర గణాంక సంస్థ 2022 నివేదిక ప్రకారం భారతదేశంలో సంవత్సరానికి సగటున ఒక లక్షా అరవై ఐదు వేల మంది రైతులు మరియు కూలీలు ఆత్మహత్య చేసుకుంటున్నారు. అంటే రోజుకు నాలుగు వందల యాభై మంది, ప్రతి రెండు నిమిషాలకు ఒక కార్మికుడు జీవితాన్ని వదిలేసుకుంటున్నాడు. డెబ్బై రెండు శాతం కార్మికులకు ఆరోగ్య బీమా లేదు. నిర్మాణ రంగంలో నేటికీ రోజుకు సగటున పన్నెండు గంటలకు పైగా పని చేయిస్తున్నారు. పని ప్రదేశంలో మహిళా కార్మికులలో ఇరవై ఏడు శాతం మంది వేధింపులకు గురవుతున్నారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ 2024 నివేదిక ప్రకారం ప్రపంచంలో రెండు వందల కోట్లకు పైగా కార్మికులు అనధికారిక ఆర్థిక వ్యవస్థలో పని చేస్తున్నారు. వారిలో తొంభై శాతం దక్షిణ ఆసియా మరియు ఆఫ్రికా దేశాలకు చెందినవారు.బాల్యం అమ్ముడుపోతోంది యూనిసెఫ్ 2023 నివేదిక ప్రకారం భారతదేశంలో ఒక కోటి అరవై లక్షల మంది బాలకార్మికులు ఉన్నారు. చదువు చెప్పించుకోవాల్సిన వయసులో వీళ్ళు ఇటుకలు తయారు చేస్తున్నారు, బుట్టలు అల్లుతున్నారు, రోడ్లు వేస్తున్నారు. ఈ చేతులు పాఠ్యపుస్తకాలు పట్టుకోవాల్సినవి ఇటుకలు కాదు. ఒక కార్మికుని బిడ్డ చదువుకోలేకపోతే మరో తరం కూడా అదే అంధకారంలో ఉండిపోతుంది. ఈ చక్రాన్ని ఆపాల్సిన బాధ్యత సమాజానిదే, ప్రభుత్వానిదే.వలస వేదన, స్వంత ఊరు వదిలి పట్నం వెళ్ళినా పరాయివాళ్ళే2020 మహమ్మారి సమయంలో భారతదేశం చూసిన దృశ్యం మర్చిపోలేనిది. కోట్లాది వలస కార్మికులు భుజాలపై సంచులు వేసుకుని వందల మైళ్ళు నడిచారు. దారిలోనే పిల్లలను పోగొట్టుకున్నవారు, ఆకలితో కుప్పకూలినవారు ఉన్నారు. కానీ ఆ నడక ముగిసిన తర్వాత మన దేశం వారిని మళ్ళీ మర్చిపోయింది. ఆరేళ్ళు గడిచినా వలస కార్మికులకు పట్టణ ఉపాధి హామీ పథకం ఇంకా సంపూర్ణంగా అమలు కాలేదు. వారి బాధలు వినే వ్యవస్థ ఇంకా రూపుదిద్దుకోలేదు.మే డే లక్ష్యం నెరవేరిందా?నూట ముప్పై ఏడు సంవత్సరాల క్రితం కార్మికులు కోరింది మూడు విషయాలే, ఎనిమిది గంటల పని, ఎనిమిది గంటల విశ్రాంతి, ఎనిమిది గంటల వినోదం. ఈ చట్టాలు కాగితంపై వచ్చాయి. కానీ ఆచరణలో? 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త కార్మిక నియమావళిలో నిర్మాణ కార్మికులకు రోజుకు పన్నెండు గంటలు పని చేయించే అవకాశం కల్పించారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ 1919 నాటి ఒప్పందం, ఎనిమిది గంటల పని హక్కు, ఇంకా భారతదేశం పూర్తిగా ఆమోదించలేదు. అంటే ఎనిమిది గంటల కోసం 1886లో నెత్తురు చిందించారు. 2026లో కూడా ఆ పోరాటం కొనసాగుతోంది. ఆక్స్‌ఫామ్ భారత్ 2024 నివేదిక ప్రకారం కార్మికుడు ఉత్పత్తి చేసే విలువకూ, అతడికి చెల్లించే వేతనానికీ మధ్య అంతరం ప్రతి దశాబ్దం పెరుగుతూనే ఉంది.

### యంత్రాల యుగంలో కార్మికుడికి ఏమి మిగులుతుంది.?

ఇప్పుడు కొత్త ముప్పు వచ్చింది, కృత్రిమ మేధస్సు మరియు యంత్రీకరణ. మెకిన్సే ప్రపంచ పరిశోధనా సంస్థ అంచనా ప్రకారం 2030 నాటికి భారతదేశంలో పన్నెండు కోట్ల మంది కార్మికులు తమ ఉద్యోగాలు కోల్పోవచ్చు. కర్మాగారాలు యంత్రాలకు అప్పగించే రోజు దగ్గరలో ఉంది. సాంకేతిక విజ్ఞానం పెట్టుబడిదారుడి జేబు నింపుతుంది, కానీ కార్మికుని పొట్టను నింపదు. తిరిగి నిలబడటానికి కార్మికునికి నైపుణ్య శిక్షణ, సామాజిక రక్షణ కల్పించే విధానాలు ఇంకా పటిష్టంగా రూపుదిద్దుకోవడం లేదు.అయినా ఆశ లేకపోలేదు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2023-24లో ఇరవై ఐదు కోట్ల మందికి పని కల్పించారు. కేరళలో కార్మికులకు సంఘటిత రక్షణ, సంక్షేమ నిధులు దేశానికి మార్గదర్శకంగా ఉన్నాయి. ఈ దిశలో జాతీయ స్థాయిలో ముందుకు వెళ్ళాలంటే రాజకీయ చిత్తశుద్ధి మరియు సామాజిక చైతన్యం రెండూ కావాలి.మన బాధ్యత, మే డే కేవలం సెలవు కాదుమీరు ఈ రోజు ధరించిన చొక్కా ఒక కార్మికుడు కుట్టాడు. మీరు తింటున్న భోజనం ఒక రైతు పండించాడు. మీరు నివసించే ఇల్లు ఒక కూలీ నిర్మించాడు. అయినా ఆ చేతులకు గుర్తింపు లేదు, గౌరవం లేదు, భద్రత లేదు.

### మే డే ఒక సెలవు మాత్రమే కాదు, అది ఒక జ్ఞాపకం..

కార్మికుని విలువ గుర్తించమని, అతని హక్కులు రక్షించమని చేసే విజ్ఞప్తి. ఈ మే డేన మనం ఒక్కటి చేద్దాం, మన చుట్టూ ఉన్న ఒక్క కార్మికుడికైనా ధన్యవాదాలు చెప్పండి. ఆ మాటే చాలు



,ఒక చిన్న మార్పుకు మొదలు. గణాంకాల మూలాలు: జాతీయ నమూనా సర్వే సంస్థ 2022-23, అంతర్జాతీయ కార్మిక సంస్థ 2024, జాతీయ నేర గణాంక సంస్థ 2022, యూనిసెఫ్ 2023, ఆక్స్‌ఫామ్ భారత్ అసమానత నివేదిక 2024, పిఎల్ఎఫ్ఎస్ 2023, మెకిన్సే ప్రపంచ పరిశోధనా సంస్థ

**సింహాచలం లక్ష్మణస్వామి**



వ్యవస్థాపక అధ్యక్షులు
ఆయుర్వేద పరంపర మూలిక వైద్య మహా సంఘం, హైదరాబాద్
దూరవాణి: 9908289830

## క్రమశిక్షణ పట్టుదల ఉపాధ్యాయుల మార్గదర్శకతతో
# ఈ విజయాన్ని సాధించాం: బుచ్చిరెడ్డి

**- విద్యార్థుల కృషి తల్లిదండ్రుల సహకారం మరువలేము - భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలి**

ఉప్పల్ (ప్రశ్న న్యూస్) వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ సాయిరాం కాన్వెంట్ హై స్కూల్లో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మరోసారి ప్రతిభను చాటుకుంది. 2026 సంవత్సరానికి జరిగిన పదవ తరగతి పరీక్షల్లో ఈ పాఠశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించి, విద్యా ప్రగతిలో తమ ప్రతిభను నిరూపించారు.ఈ ఏడాది స్కూల్ టాపర్‌గా 2621131374 ఎం. ఎం.మనశ్వి నిలిచింది.ఆమె మొత్తం 585 మార్కులు సాధించి పాఠశాలలోనే కాకుండా వెంకట్ రెడ్డి నగర్ డివిజన్లో అగ్రస్థానాన్ని అందుకుంది. ఈ సందర్భంగా సాయిరాం కాన్వెంట్ స్కూల్ చైర్మన్ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల, ఉపాధ్యాయుల మార్గదర్శకతతో ఈ విజయాన్ని సాధించినట్లు విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల నిబద్ధత వల్లే ఈ గొప్ప ఫలితాలు సాధ్యమయ్యాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షల్లో టాపర్లుగా నిలిచిన సాహితీ, భవాని, అనూష,విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ ఫలితాలు మరోసారి ఈ విద్యాసంస్థ నాణ్యతను ప్రతిబింబిస్తున్నాయని, భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ప్రోత్సాహకంగా నిలుస్తాయని తెలిపారు. మొత్తంగా, సాయిరాం కాన్వెంట్ హై



స్కూల్ విద్యార్థులు ఈ సంవత్సరం కూడా అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తెచ్చారని పదవ తరగతి



# న్యూఢిల్లీ శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

## - బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం- మే 1న ధ్వజారోహణం




న్యూఢిల్లీ(ప్రశ్న న్యూస్) శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. అంకురార్పణం సందర్భంగా సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహించారు.సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం అనంతరం శాస్త్రోక్తంగా బ్రహ్మోత్సవాలకు అంకురార్పణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో న్యూ ఢిల్లీ స్థానిక సలహా మండలి అధ్యక్షులు సుమంత్ రెడ్డి, ఏఈవో బాలరాజు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు రంగనాయక్, ఉదయ్ కుమార్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ దివ్య బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపను పొందాలని భక్తులను కోరుతున్నారు.

## తెలంగాణ ఐ&పిఆర్ కమీషనర్ తో తెలంగాణ జర్నలిస్ట్ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ జేఏసీ



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** తెలంగాణ సమాచార,పౌర సంబంధాల (ఐడపిఆర్) శాఖకు కొత్త ప్రత్యేక కమిషనర్గా బాధ్యతలు స్వీకరించిన ముకుంద రెడ్డి ను గురువారం ఏప్రిల్ 30,2026,మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ జర్నలిస్ట్ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటి జేఏసీ కన్వినర్లు కే. కోటేశ్వరరావు,అనంచిన్ని వెంకటేశ్వరరావు,కో కన్వినర్లు నర్సింహా చారి, పురుషోత్తం,బాపట్ల కృష్ణమోహన్, వెంకటేశ్వర్లు, ఐ వ్యూ కిషోర్, బాలకృష్ణ తుమ్మల తదితరులు.ఈ సందర్భంగా తెలంగాణ జర్నలిస్టుల జేఏసీ కన్వినర్లు కమీషనర్ తో మాట్లాడుతూ అక్రిడిటేషన్ కార్డులు అర్హత కలిగిన వారికి తప్పకుండా అందచేయాలని, కేబుల్ టీవీ జర్నలిస్టులకు కూడా అక్రిడిటేషన్ ఇవ్వాలని అన్నారు. కమిషనర్ స్పందిస్తూ జర్నలిస్టుల అక్రిడిటేషన్ ప్రక్రియ నిరంతరం ఉంటుంది అని, అర్హత కలిగిన జర్నలిస్టులు అందరికి న్యాయం చేస్తాము అన్నారు.

# మహిళా శక్తికి ప్రాధాన్యం

- మహిళా మోర్చా అధ్యక్షురాలిగా పెంచాల సౌమ్య
- బండి సంజయ్ నాయకత్వంలో పార్టీ బలోపేతం దిశగా కృషి
- భాజపా కార్యదర్శి : పెంచాల మహేష్
- బోయినిపల్లి భాజపా లో నూతన ఉత్సహం
- పెంచాల సౌమ్య - మహేష్ దంపతుల నియామకం



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల మహిళా మోర్చా అధ్యక్షురాలిగా బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ పెంచాల సౌమ్య, భాజపా మండల కార్యదర్శిగా పెంచాల మహేష్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ నియామకానికి కృషి చేసిన భాజపా జిల్లా అధ్యక్షులు గోపి, మండల అధ్యక్షులు ఎడపల్లి పరశు రాంలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా కేంద్రమంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజాహిత పథకాలను గ్రామస్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని, మహిళల సాధికారత కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేస్తూ, కార్యకర్తలతో కలిసి బోయినిపల్లి మండలంలో భాజపాను మరింత శక్తివంతంగా తీర్చిదిద్దుతామని వారు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు
# అండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం


- తెలంగాణ కో-ఆపరేటివ్ యూనియన్ లి. చైర్మన్ : మానాల మోహన్
- ముచ్కూర్ గ్రామంలో మృతుల కుటుంబాలకు మానాల మోహన్ పరామర్శ
- ప్రగాఢ సానుభూతి



**భీంగల్ (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా, భీంగల్ మండలంలోని ముచ్కూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన పలు మృతుల కుటుంబాలను గురువారం తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నేత మానాల మోహన్ పరామర్శించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన బాధిత కుటుంబాలను కలిసి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా మానాల మోహన్ మాట్లాడుతూ, "అకాల మరణాలతో కుటుంబాలు తీవ్ర విషాదంలో మునిగిపోయాయి. ఇలాంటి సమయంలో ప్రతి ఒక్కరూ వారికి తోడుగా నిలవాలి. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున తగిన సహాయం అందేలా చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తాం. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుంది" అని అన్నారు.అలాగే, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు తాను పూర్తి స్థాయిలో సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు అవినాష్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మురారి,సీనియర్ నాయకులు తెడ్డు అశోక్, బాయికాడి రాజు,తదితరులు పాల్గొన్నారు.

# విలాసాగర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

- 200 మందికి సేవలు- గ్రామ ప్రజల ఆరోగ్యానికి వైద్య శిబిరాలు దోహదపడుతాయి
- విలాసాగర్ సర్పంచ్ : ఏనుగుల కనుకయ్య



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)**రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, విలాసాగర్ గ్రామంలో మెడికవర్ హాస్పిటల్ - కరీంనగర్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ అనుగుల కనకయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు (జనరల్ మెడిసిన్) ఆధ్వర్యంలో వైద్య బృందం గ్రామ ప్రజలకు పరీక్షలు నిర్వహించి చికిత్స అందించింది. శిబిరంలో సుమారు 200 మందికి వైద్య సేవలు అందించారు.రోగులకు రక్తపోటు (బీపీ), జిఆర్బిఎస్,ఈసీజీ వంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఏనుగుల కనకయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. గ్రామానికి వచ్చి సేవలు అందించిన మెడికవర్ హాస్పిటల్ వైద్య బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి శిబిరాలను మరింతగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ హెడ్ కిరణ్, కర్ణాకర్, రఘు,వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని వైద్య సేవలు పొందారు.

## నరేంద్రమోదీ పర్యటనకు సన్నాహాలు - బీజేపీ సమావేశం

- గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం దిశగా చర్యలు
- భాజపా మండలాధ్యక్షులు : ఎడపల్లి పరశురాం
- బోయినిపల్లి మండలంలో బీజేపీ కార్యవర్గ సమావేశం -- పార్టీ బలోపేతంపై దృష్టి



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మండల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన కార్యవర్గ సభ్యులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు హాజరై పార్టీ నిర్మాణంపై కీలక సూచనలు చేశారు. ప్రారంభ దశలోనే సంస్థను పటిష్టంగా నిర్మించుకోవడం అత్యంత అవసరమని, ముఖ్యంగా బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని ఆయన సూచించారు. అలాగే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంచాలని పేర్కొన్నారు.ఇక మే 10న జరగనున్న ప్రధాని నరేంద్రమోదీ పర్యటన, మే 12న నిర్వహించనున్న హిందూ యాత్ర కార్యక్రమాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించి, వాటిని విజయవంతం చేయడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు.ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శులు మెరుపుల గంగాధర్ గౌడ్, పాలోజీ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు ఇల్లందులో బాలయ్య, పసికంటి వెంకటేష్, అన్నిమల్ల మోహన్ బాబు, కందారపు వెంకటేష్ పాల్గొన్నారు. మోర్చా అధ్యక్షులలో మహిళా మోర్చా అధ్యక్షురాలు బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ పెంచాల సౌమ్య, యువమోర్చా అధ్యక్షుడు శరత్ చంద్ర రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సుంకపాక ప్రభు, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు తిప్పర వేణి శ్రీనివాస్ పాల్గొన్నారు.మాజీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు స్వామి కుమార్, వినోద్, అనిల్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.

## కార్మిక హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

- కార్మిక ఉద్యమాలే సమాజ అభివృద్ధికి పునాది
- ఉద్యోగ భద్రత, న్యాయ వేతనాల కోసం పోరాటం కొనసాగాలి
- కార్మిక సంక్షేమం ప్రభుత్వాల బాధ్యత
- ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి : కడారి రాములు




**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో నేడు శుక్రవారం నిర్వహించనున్న "మే డే" వేడుకలను పురస్కరించుకొని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు కార్మికులకు సందేశం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచ కార్మికుల ఐక్యతకు ప్రతీకగా నిలిచిన మే డే ప్రతి కార్మికుడికి ప్రేరణగా నిలవాలని అన్నారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం జరిగిన చారిత్రక పోరాటాల ఫలితమే ఈ రోజు అని పేర్కొన్నారు. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ వంటి సంస్థలు దేశంలో కార్మిక ఉద్యమానికి బలమైన పునాది వేసినట్లు గుర్తుచేశారు. మే డే ఉద్దేశం కేవలం వేడుకలు కాకుండా, కార్మికుల సమస్యలపై అవగాహన పెంచడం, హక్కుల సాధన కోసం పోరాటానికి సిద్ధం కావడం కావాలని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఎనిమిది గంటల పని విధానం, కనీస వేతనాలు వంటి హక్కుల కోసం పోరాడిన చరిత్రను ఈ రోజు గుర్తు చేస్తుందని తెలిపారు.ప్రస్తుతం పెరుగుతున్న ధరలు, ఉద్యోగ భద్రత లేకపోవడం, కార్మిక చట్టాల మార్పులతో కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఈ పరిస్థితుల్లో కార్మిక సంఘాలు మరింత ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వాలు సరైన విధానాలు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ మే డేను కార్మికుల ఐక్యతకు నాంది పలుకుతూ, సమాజ అభివృద్ధిలో కార్మికుల పాత్రను గుర్తుచేసే రోజుగా జరుపుకోవాలని కడారి రాములు పేర్కొన్నారు.

## వేములవాడలో ఆలయ ఉద్యోగులకు
# ఘనంగా వీడ్కోలు

- రఘునందన్, కమలకు ఘన సన్మానం - వీడ్కోలు





**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగుల గౌరవార్థం గురువారం భీమేశ్వర సదన్‌లో వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని టి.ఎన్.జి.ఓస్ స్పెషల్ యూనిట్ మినిస్టీరియల్, నాలుగో తరగతి సిబ్బంది యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా సేవలందించిన మధు రఘునందన్, అలాగే స్వీపర్‌గా పనిచేసిన బి. కమలలను ఘనంగా సన్మానించారు. వారి దీర్ఘకాల సేవలను స్మరించుకుంటూ సహచర ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు.ఆలయ ఈఓ రమాదేవి మాట్లాడుతూ, విధుల్లో నిబద్ధతతో పనిచేసి ఆలయానికి మంచి పేరు తెచ్చిన వీరి సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆరోగ్యం, ఆనందంతో జీవించాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలయ తరఫున శేషవస్త్రం, లడ్డూ ప్రసాదం, స్వామివారి చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందించగా, ఆలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మంత్రి పదవి రాకపోవడంతోనే కవితక్కపై విషపు వ్యాఖ్యలు: కొట్టాల యాదగిరి

- రాజగోపాల్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్



**గజ్వేల్ (ప్రశ్న న్యూస్)** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కవితక్కపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నూతన టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొట్టాల యాదగిరి తీవ్రంగా ఖండించారు. గజ్వేల్ నియోజకవర్గంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మంత్రి పదవి రాకపోవడంతో కలిగిన నిరాశ, ఆవేదన కారణంగానే రాజగోపాల్ రెడ్డి ఇలాంటి అసభ్యకర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు.రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, అయితే మహిళలపై వ్యక్తిగత దాడులు చేయడం నీచమైన మనస్తత్వానికి నిదర్శనమని అన్నారు. మహిళలను గౌరవించే సంస్కారం ఉండాలని, ఆడబిడ్డలపై వ్యాఖ్యలు చేసే ముందు కుటుంబంలోని మహిళలను గుర్తు చేసుకోవాలని సూచించారు. కవితక్కపై చేసిన వ్యాఖ్యలు తెలంగాణ మహిళలందరినీ అవమానించినట్లేనని స్పష్టం చేశారు. పూటకో పార్టీ, పూటకో మాట మాట్లాడే రాజగోపాల్ రెడ్డి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ మహిళలు, ప్రజాసంఘాలు తగిన రీతిలో స్పందిస్తాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎడ్ల నర్సింలు, నరేందర్ రెడ్డి, రాజయ్య, శ్రీకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కోదండరాం సార్‌కు ఎమ్మెల్సీ పదవి వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన నీరుడి స్వామి



**గజ్వేల్(ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లో తెలంగాణ ఉద్యమకారుడు, ఆచార్యులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం సార్‌ను ఆయన నివాసంలో కలిసి తెలంగాణ జన సమితి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఇన్‌చార్జి బైరి రమేష్, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు నీరుడి స్వామి, యువజన విభాగ అధ్యక్షులు కీసర స్వామి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మల్లన్న సాగర్ భూ నిర్వాసితుల సమస్యలను కోదండరాం సార్ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రాజెక్టుల పేరుతో భూములు కోల్పోయిన బాధితులకు పూర్తి స్థాయి నష్టపరిహారం అందలేదని, గతంలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వంలో ఈ సమస్యను పట్టించుకోలేదని తెలిపారు. ఇప్పటికీ అనేక మంది బాధితులు నష్టపరిహారం కోసం ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో మల్లన్న సాగర్ బాధితులకు న్యాయం జరగాలని, ఈ అంశాన్ని ముఖ్యమంత్రికి తెలియజేయాలని కోదండరాం సార్‌ను కోరారు.

## గ్లోబల్ గ్రీన్ ఐకాన్ అవార్డు గ్రహీత జోగినపల్లి సంతోష్ రావుకు ఘన సన్మానం



**గజ్వేల్ (ప్రశ్న న్యూస్)** గ్లోబల్ గ్రీన్ ఐకాన్ అవార్డు అందుకున్న మాజీ రాజ్యసభ సభ్యులు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకుడు జోగినపల్లి సంతోష్ రావుకు వర్గల్‌లోని ఫార్మ్ స్టేలో ఘనంగా అభినందన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మునిసిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎన్‌సీ సంతోష్ కలిసి సంతోష్ రావును మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.పర్యావరణ పరిరక్షణలో ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడుతూ, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా కోట్లాది మందిలో పచ్చదనం పట్ల చైతన్యం తీసుకువచ్చారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్లలో లక్ష్మీనరసింహస్వామి
# బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**కొలిమిగుండ్ల** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని కొండపై వెలిసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం నాడు బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు ఇటిక్యాల గ్రామానికి చెందిన బాలిరెడ్డి కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి గుడి పునర్మించిన తర్వాత మొదటిసారిగా బ్రహ్మోత్సవాలు జరుగుతుండడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు నాగేశ్వర్రెడ్డి, పేరం సూర్యనారాయణ రెడ్డి, లోకేపల్లి మధు ప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శేఖర్, ఇటిక్యాల నారాయణరెడ్డి, ఇంకా ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 45 రోజులుగా

# కలుషిత త్రాగునీరు సరఫరా

### పట్టించుకోని జలమండలి అధికారులు

- గన్ ఫౌండ్రిలో విషయంగా మారిన తాగునీరు, ఆసుపత్రుల పాలవుతున్న ప్రజలు
- 45 రోజులుగా నిర్లక్ష్యం -- కలుషిత నీటితో హైదరాబాద్‌లో ఆరోగ్య సంక్షోభం
- మా పరిధిలో లేదు అంటున్న అధికారులు, ప్రజల ప్రాణాలతో ఆట
- నీళ్లు తాగితే జబ్బులు, గన్ ఫౌండ్రి ప్రజల కష్టాలు ఎవరి దృష్టికి తీసుకెళ్ళాలి








**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగర మధ్యలో ఉన్న గౌన్ ఫౌండ్రీ  లో కలుషిత తాగునీటి సమస్య తీవ్రమై ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. గత 45 రోజులుగా కలుషిత తాగునీరు సరఫరా అవుతున్నప్పటికీ జలమండలి అధికారులు పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. నాణ్యతలేని నీరు నేరుగా ఇళ్లకు చేరుతుండగా, ప్రజలు అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల బాట పట్టడం ఆందోళనకర పరిణామంగా మారింది. గన్ ఫౌండ్రీ ప్రాంతంలో సరఫరా అవుతున్న మీరు మురికి నీరుతో కలిసి దుర్వాసన, మసక రంగు ఉండటం వల్ల ఎలా తాగుతామని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నీరు తాగిన వెంటనే జ్వరాలు, విరేచనాలు, చర్మ వ్యాధులు వంటి సమస్యలు తలెత్తుతున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు ఎక్కువగా అనారోగ్య భారీగా పడి అనేక కుటుంబాలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ పరిస్థితి ప్రజల ఆరోగ్య భద్రతపై పెద్ద ప్రశ్నార్థకంగా మారింది. స్థానికులు పలుమార్లు జలమండలి అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు "మా పరిధిలో లేదు" అంటూ బాధ్యత తప్పించుకోవడం మరింత ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. ఒక విభాగం మరొక విభాగంపై నెట్టేసుకుంటూ కాలం గడుపుతుండగా, సమస్య మాత్రం రోజురోజుకీ తీవ్రమవుతోంది. తాగునీటి పైపులు డ్రైనేజీ పైపులతో కలిసిపోవడం, పాత పైపులైన్ల లీకేజీలు ఈ సమస్యకు ప్రధాన కారణాలుగా అనుమానిస్తున్నారు. అయినప్పటికీ సమస్య మూలాన్ని గుర్తించి పరిష్కరించే దిశగా చర్యలు అసలు కనిపించడం లేదు. ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మినరల్ బాటిల్ నీటిపై ఆధారపడాల్సి దుస్థితి వస్తుండగా, అది ఆర్థికంగా కూడా భారంగా మారింది. రోజువారీ కూలీలకు, మధ్యతరగతి కుటుంబాలకు ఇది మరింత కష్టసాధ్యంగా మారింది.

### నీళ్లు తాగితే జబ్బులు వస్తున్నాయి...

గన్ ఫౌండ్రీ ప్రాంతంలో కలుషిత నీటి సమస్య పై  ఎవరిని ఆశ్రయించాలి.? ఏ ప్రజా ప్రతినిధి స్పందిస్తాడు.?  అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల ముందు ప్రజలను ఓట్లు అడిగిన నాయకుడు ఒక్కరు ఇప్పుడు కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నీటి నాణ్యతను పరిశీలించి, కలుషితానికి కారణమైన మూలాలను గుర్తించి, పాత పైపులైన్లను వెంటనే మరమ్మతు చేయాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే బాధితులకు వైద్య సహాయం అందించడంతో పాటు, శుద్ధి చేసిన తాగునీటిని తాత్కాలికంగా సరఫరా చేయాలని సూచిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే పరిస్థితి అదుపు తప్పే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నగర నడి మధ్యలో  ఇలాంటి పరిస్థితి నెలకొనడం కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వైఫల్యానికి నిదర్శనమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతున్న ఈ సంక్షోభాన్ని ప్రభుత్వం అత్యవసరంగా పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. మరి దీనిపై జలమండలి ఎండి మంత్రులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# తెలంగాణలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల జారీ

- అక్రిడిటేషన్ల సంఖ్య తేలితే జర్నలిస్ట్‌లకు మరిన్ని సౌకర్యాల కల్పన - గతం కంటే ఇప్పుడు రెట్టింపు సంఖ్యలో అక్రిడిటేషన్ల మంజూరు
- మే10లోగా దరఖాస్తు చేసుకున్న వారందరికీ అక్రిడిటేషన్లు - మే1 అన్ని జిల్లాల్లో అక్రిడిటేషన్ల పంపిణీకి కలెక్టర్లకు ఆదేశం
- మే 15వరకు అందరికీ బస్సు పాస్‌ల పొడిగింపు - రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో అర్హులైన ప్రతి జర్నలిస్ట్‌కు అక్రిడిటేషన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  ఆలోచన మేరకు పాత్రికేయులకు ఆరోగ్యంతోపాటు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని అన్నారు. గురువారం నాడు సమాచార శాఖ ఆధ్వర్యాన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన అక్రిడిటేషన్ కార్డులను ఇంతవరకు పొడిగించామని, దేశంలో, ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న ఉత్తమ విధానాలను ఇక్కడ అనుసరించాలన్న ఆలోచన మేరకు పరిశీలన సాగిందని అందువల్లే ఈ కార్డుల జారీలో ఆలస్యం చోటుచేసుకుందన్నారు. గత ప్రభుత్వం 32,500 మందికి అక్రిడిటేషన్లు ఇచ్చే అవకాశం ఉన్నా 23,352 కే పరిమితం చేసిందన్నారు. తమ ప్రభుత్వం ఇప్పుడు సుమారు 46 వేల మందికి పైగా  అక్రిడిటేషన్లు ఇచ్చేలా మార్పులు చేసిందని తెలిపారు. ఇప్పటికే సుమారు 2800 వరకు కార్డులను ఆమోదించడం జరిగిందని వివరించారు. జర్నలిస్టుల సూచనల మేరకు జీవోలలో మార్పులు చేర్పులు చేశామని, అర్హులైన జర్నలిస్టులకు కార్డుల మంజూరులో వెనకడుగు ప్రసక్తే లేదని అన్నారు. మే 1వ తేదీన అన్ని జిల్లాల్లో  అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ చేయాలంటూ కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తామని మంత్రి పొంగులేటి ప్రకటించారు.

ఈ ప్రక్రియలో మే 10 వతేదీని ఒక కటాఫ్ డేట్‌గా పెట్టుకొని దరఖాస్తులు చేసుకోవాలని, ఆ తేదీలోగా వచ్చే దరఖాస్తులను ఆమోదించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో అక్రిడిటేషన్లు సంఖ్య తేలితే  జర్నలిస్టులకు ఆరోగ్యం ఇతర సౌకర్యాలు కల్పించేందుకు ఒక ప్రణాళిక రూపొందించుకోవచ్చునని అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  ఈ దిశగా పలు సూచనలు చేశారని వెల్లడించారు. అంతేగాక జర్నలిస్టులు వివిధ సంస్థలలో ఉద్యోగాలు మారినప్పటికీ  అక్రిడిటేషన్ల మంజూరు ఓ నిరంతర ప్రక్రియగా సాగుతుందని ఈ విషయంలో ఎటువంటి సందేహాలు వద్దని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని త్వరలో పాత్రికేయ సంఘాలతో భేటీ అవుతామని తెలిపారు. ఏప్రిల్ 30తో కొంతమంది జర్నలిస్టుల  బస్సుపాస్‌ల గడువు ముగుస్తున్నందున మరో 15 రోజుల పాటు పొడిగించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ ముకుందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా పద్ధతి మార్చుకుంటే

# చర్చలకు మేం సిద్ధం

### - ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్



టెహ్రాన్ (ప్రశ్న న్యూస్) అమెరికా తన వైఖరి మార్చుకుంటే, దౌత్యమార్గంలో చర్చలు జరపడానికి టెహ్రాన్ సిద్ధంగా ఉందని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ స్పష్టం చేశారు. రెచ్చగొట్టే చర్యలు, మితిమీరిన విధానాలకు వాషింగ్టన్ స్వస్తి పలికితేనే దౌత్య ప్రక్రియను ముందుకు తీసుకెళతామని ఆయన గురువారం తెలిపారు. జపాన్ ప్రధాని సనాయే టకాయిచీతో ఫోన్‌లో మాట్లాడిన పెజెష్కియాన్, గల్ఫ్ మరియు హర్మూజ్ జలసంధిలో ప్రస్తుత అభద్రతకు అమెరికా, ఇజ్రాయెల్ చర్యలే కారణమని ఆరోపించారు. ఇరాన్ నౌకలపై అమెరికన్ సముద్రపు దొంగతనాన్ని ఆపాలని, దానిని అందరూ ఖండించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సంభాషణలో భాగంగా హర్మూజ్ జలసంధిలో చిక్కుకున్న జపాన్ నౌక, సిబ్బందిని విడిచిపెట్టడంపై ఇరువురు నేతలు చర్చించారు. ముగ్గురు జపాన్ సిబ్బందితో ఉన్న తమ నౌకను సురక్షితంగా పంపడాన్ని సానుకూల పరిణామంగా భావిస్తున్నట్లు టకాయిచీ పేర్కొన్నారు. అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు త్వరగా పునఃప్రారంభమై తుది ఒప్పందం కుదరాలని ఆమె ఆకాంక్షించారు. హోర్ముజ్ జలసంధిలో అన్ని దేశాల నౌకలకు స్వేచ్ఛాయుత, సురక్షిత ప్రయాణాన్ని కల్పించాలని ఆమె గట్టిగా కోరారు. కాగా, పర్షియన్ గల్ఫ్ నేషన్ డే సందర్భంగా పెజెష్కియాన్ మాట్లాడుతూ, సముద్ర మార్గాలపై దిగ్బంధనం విధించడం అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని, ఇది ప్రపంచ శాంతికి ముప్పు అని అన్నారు. పాకిస్థాన్‌లో విఫలమైన చర్చల అనంతరం అమెరికా హోర్ముజ్ జలసంధిపై దిగ్బంధనం విధించిన విషయం తెలిసిందే.

# గూడూరులో 45.8 డిగ్రీల ఉష్ణోగ్రత

### – ఈ సీజన్ లో ఇదే రికార్డ్!



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో ఎండలు మండిపోతున్నాయి. నెల్లూరు జిల్లా గూడూరులో రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రత నమోదైంది. గురువారం అక్కడ ఏకంగా 45.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ సీజన్‌లో రాష్ట్రంలో ఇదే అత్యధిక ఉష్ణోగ్రత కావడం గమనార్హం. రాష్ట్రవ్యాప్తంగా 216 మండలాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. రానున్న రెండు రోజుల పాటు రాష్ట్రంలో భానుడి భగభగలు కొనసాగుతాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ హెచ్చరించారు. రేపు పార్వతీపురం మన్యం, పోలవరం జిల్లాల్లోని 9 మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఆయన తెలిపారు. మరోవైపు, ద్రోణి ప్రభావంతో కొన్ని జిల్లాల్లో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వివరించారు. నేడు  శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, పోలవరం, నెల్లూరు, అనంతపురం, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడొచ్చని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు, వ్యవసాయ కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వర్షం పడే సమయంలో చెట్ల కింద ఆశ్రయం పొందవద్దని ఆయన స్పష్టం చేశారు. ఒకవైపు తీవ్రమైన ఎండలు, మరోవైపు పిడుగులతో కూడిన వర్షాల హెచ్చరికలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు.

# మోదీ హైదరాబాద్ పర్యటన

### – కీలక విషయాలను వెల్లడించిన కిషన్ రెడ్డి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ మే 10వ తేదీన తెలంగాణలో పర్యటించనున్నట్లు ఆయన మీడియాకు తెలియజేశారు. ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత మోదీ తొలిసారిగా తెలంగాణకు రానుండటంతో ఈ పర్యటనపై అటు రాజకీయంగా, ఇటు పాలనాపరంగా భారీ అంచనాలు నెలకొన్నాయి.  ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ.7,823 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా తెలంగాణలో రైల్వే వ్యవస్థను బలోపేతం చేసేందుకు కేంద్రం కట్టుబడి ఉందని, ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు రూ. 85 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. హైదరాబాద్ నుంచి యాదగిరిగుట్ట వరకు ఎంఎంటీఎస్ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని కిషన్ రెడ్డి తెలిపారు. అలాగే, ములుగులో ఏర్పాటు చేయనున్న సమ్మక్క – సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణ పనులు కూడా త్వరలోనే పట్టాలెక్కనున్నాయని వెల్లడించారు. వరంగల్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ప్రధాన మంత్రి కాకతీయ టెక్స్‌టైల్ పార్కు'ను వేగంగా అభివృద్ధి చేస్తున్నామని కిషన్ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా మంజూరైన ఏడు మెగా టెక్స్‌టైల్ పార్కుల్లో ఇది ఒకటని చెప్పారు. ఈ పార్కు రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి వెన్నెముకగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు, ప్రధాని పర్యటన సందర్భంగా హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సభకు 3 లక్షల మందిని తరలించాలని రాష్ట్ర బీజేపీ నాయకత్వం భావిస్తోంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588